UNIVERSAL
LIBRARY
OU_204565
UNIVERSAL
LIBRARY

శూర సంసోను

(సద్గ్రంథోక్త ఐదంకముల నాటకము)

★

గ్రంథకర్త:

శ్రీ అడ్డాడ వీరభద్రాచారిచే

పత్రాభిప్రాయము
సూచనలననుసరించి

★

ప్రకాశకులు:

కుటుకూరి సుబ్బారావు సన్

(కుటుకూరి స్వరాజ్య వెంకట సత్యనారాయణరావు)

ప్రొప్రయిటరు: సరస్వతీ బుక్ డిపో

బెజవాడ

1946

రు 1—0—0

విజ్ఞప్తి

నే నిటీవల ఉద్యోగము నుండి ఖాళీగానుండ వలసి సదినములు కొన్ని సంప్రాప్తించినవి. సంగీతమునను, నాట్యకళ యందభిరుచిగల వాఁడ నగుటచే క్రైస్తవ జన సామాన్యమున కేదైన నొక నాటకముండిన బాగుండునని తలఁచి యీ ప్రయత్నమునకు పూనుకొంటిని. తగు సమర్థుఁడను కాకపోవుట వలన నాకీయానందము నెవరీయఁ గలరాయని వెతకితిని.

నాకు సమీపమునందలి ముదునూరు గ్రామ వాస్తవ్యులు శ్రీ అడ్డాడ వీరభద్రాచార్యులుంగారి పరిచయము లభించినది. వారికి విషయము నెఱుకపఱచి, "పాత నిబంధన"లోని సంసోను కథా భాగమును వినిపించి, నాటక రూపమున తయారు చేయ వలసినదిగా కోరితిని. పదునైదు దినములలో నారింటికి వెళ్ళితిని ఆకాలమున నన్ను చూచుట తోడనే రచించి నాకిచ్చిరి.

నాటక మాడించ వలెనను యాశగలిగి సమర్థులగు నటులతోను ఎనిమిది వాద్యములతోను ఒకతూరి నాటకమును బోళ్ళపాడు గ్రామములో ఆడించితిని. ప్రేక్షకులు కడు ఉత్సాహమును కనుపరచిరి. సంసోను పాత్రధారియు నామిత్రులునగు, టి హెంచ్ కోటయ్యగారు "ఆనందమిదియేగా" "పరమాత్మ శ్రీయెహోవ" యను కీర్తనలను వారు స్వయముగ వ్రాసి నాటకమున పాడి వన్నెఁ దెచ్చిరి

ఈ నాటక రచనోద్యమమున మాకెంతయు తోడ్పడిన శ్రీ ముదునూరు సత్య నారాయణ మూర్తిగారికిని, తమ యభిప్రాయములు నొసగిన మహనీయులకును యీ గ్రంథ ప్రచురణా ముద్రణ భారములను వహించిన కురుకూరి సుబ్బారావు సన్ సరస్వతీ బుక్ డిపో బెజవాడ వారికిని నేనెంతయు కృతజ్ఞుఁడను.

ఇట్లు విధేయుఁడు,

బోళ్ళపాడు
4-5-46

నత్తా అబ్రహాము.

గ్రంథకర్త మనవి

గుణగ్రహణ పారీణులారా !

బొల్లపాడు గ్రామకాపురస్థుఁడు సత్తా అబ్రహాము యీనాటకము రచించ వలసినదిగా నన్ను ప్రేరేపించెను. నాటక రచనయందు అలవాటు లేక పోయినను అతని ఉత్సాహమును ఊతగా తీసికొని నా మిత్రులగు ముదునూరు సత్య నారాయణ మూర్తిగారి సహాయముతోను ప్రయత్నించి నే నీగ్రంథమును పూర్తిచేసి అతని కిచ్చితిని.

ఈ నాటకము నందలి కథా విధానము, భావ కల్పనము హైందవ నాటకముల ననుసరించి చాల వరకు చిత్రించితిని. ఇందు శృంగార కరుణా వీర రసములకు ప్రాధాన్యమియ్య బడినది. ప్రాజ్ఞులు యిందలి దోషములను త్యజించి గుణములను స్వీకరింతురుగాత !

ఇట్లు

సుజనవిధేయుఁడు

(సం) అడ్డాడ వీరభద్రాచార్యులు.

ముదునూరు
21-11-45

తొలిపలుకు

ఈ దృశ్యకావ్యము నా మూలముఁ బ్రతించితిని. మూఁడు గంటలకాలములోఁ బ్రదర్శింప ననువుగల నాటకమును నానందము మాత్రము నన్నుఁ వివశుఁ జేసినది. ఇందలి ఇతి వృత్తము పవిత్ర గ్రంథమగు 'బైబిలు'నుండి పరిగ్రహింపబడినది. ఇందలి నాయకుఁడు సంసోను, ఎడనెడ నాయకునివల్ల వీరోచితమగు ధీరోద్ధత్యము కాన్పించినను, జీవితము శృంగార భూయిష్ఠమగుడు నాతఁడు ధీరలలిత నాయకుఁడని చెప్పక చెప్పుచున్నది.

ఈ కవి తన నాటకమున నింకొక క్రొంగ్రొత్త పోకడఁ జూపి. మార్గదర్శియైనాఁడు అది యెద్ది యన, ఏ యిత్ఫ్లాకలనాఁడో ప్రకల్పించిన "సుఖాంత నాటకం" అను సూక్తికి విపర్యయముగా విషాదాంతముగా నీ నాటకమును బర్యవసింపఁ జేసినాఁడు. సుఖాంతములఁ జూచి ప్రపంచిక వ్యవస్థ యిదమిత్థమని తేల్చలేక కేవలానందమే జీవితావధి యని మురియుట యవి వశ్చిత విషయమేమో! యని యనిపించును. చిత్తవృత్తులఁ గలఁచి మంచి చెడుగుల నూహింపమార్గము నేరుపరచి జీవిత రంగమున వింత వింత హావభంగులఁ జిత్రింపఁ జాలు రూపకము విషాదాంతమనియు, నదియే ప్రదర్శోచితమనియు, నాయభిమతము.

"ఏకోహి దోషో గుణ సన్నిపాతే నిమజ్జతీందోః కిరణేష్వివాంకః" అనునట్లు అల్పదోషము పరిగ్రాహ్యము కాదు. ఇందలి సంభాషణ లెంతయు ముద్దుల మూటఁ గట్టుచు సామాన్య ప్రాసీకమునకుఁ గూడ కథావస్తువు తేటతెల్లమగునట్లుగా నుండి నన్నలరించినవి.

ఈ నాటక పోషకుఁడయిన అ బ్రిహాము పరిణతి యెంతయు సుచిత్రజ్ఞతను వహించుచు, సంభాషణలన తని వాగ్దేవి విష్వచ్ఛయైనది. అతఁడిట్టి సంస్కృతినేగాక ప్రదర్శన భారముఁ గూడ వహించి యెంతయు స్తుతిపాత్రుఁడయ్యెను.

ముఖ్యముగా క్రైస్తవ సమాజమున నిట్టి యభిరుచిగల విశేష జ్ఞులుండుటకును. అపూర్వమైన వారిమతగ్రంధమునందలి చక్కని గాధ నత్తి రూపకముగాఁ జిత్రింపఁ జేయుటకైనా. నీప్రకాశకుఁడు స్తుతి పాత్రుఁడు ఈకవి విశేషశ్రమ కోర్చి యింతయుత్తమ గ్రంధము లెన్నో మున్ముందు విరచించి వన్నెకెక్కగావు తమని యాశిషము.

ఇట్లు శ్రీయుత కావి
విద్వాన్
కొనేరు కుటుంబరావు,
ఆంధ్రోపాధ్యాయుడు
బోర్డుహైస్కూలు.

గుడివాడ.
2-12-45

OPINION

M R Ry P Satyanandam M. A. B. Ed., A. M; F. R. E. S.

Christian subjects are rarely dramatics. Drama is the best form to express the truths of religion to the peopie in such a way that even the illeterate can understand. Mr. Abraham has tried his best to keep the word of God in tact; and it is written in such a way that it would appeal an attractive villager, and this drama should be encouraged in every part of the Andhra Desa by every christian of any denomination.

P. Satyanandam M. A; B,Ed.
A. M. (Columbia)
F. R. E. S (London)
Lecturer
A. C. Collage, Guntur.
30 th Jan '46

OPINION

M. R. Ry G. Veukataratuana garu B A; B. Ed.
Deputy Inspector of School, Bezwada.

బైబిలు గ్రంథమునుండి గ్రహించిన ఈకథకు క్రొంగ్రొత్త రూపము నిచ్చి నూతన సాంప్రదాయములో వెలయింపజేసిరి మిల్టనువలె యాంగ్లమున వ్రాసిన పద్యగీతికను చదివినప్పు డెట్టి యానందము కలిగెనో యీనాటకమును చదివినప్పు డట్టి యానందము కలిగెను. ఇందలి పద్యములు కీర్తనలు రసవంతములు. చివర వరకు కవి కథయందలి విషయము చెడకుండ రసమును పోషించిరి. సామాన్య ప్రజలుకూడ చదివి, చూచి యానందింపదగినది.

ఇందుకు వ్రాసిన ఉపోద్ఘాతములు (M) Satyanarana-moorty & N(Abraham) కడు ప్రశంస నీయములు,

BEWADA 5-12-45 } (Sd) G) Venkataratnam,
Deputy Inspector of School

Andhra Christian Gaadharva M. Abraham Bhagavatar,
VIDYANAGAR

శూర సంసోను నాటక పుస్తకమును నేను సాంతముగ చదివితి. ఈ కాలమునకు తగిన రసపోషణ లిందున్నవి ఈనాటకోద్ధరణకు వ్రాసిన సత్తా అబ్రహాముగారు నాకు చిరకాలపరిచితులగుట యేగాక సవరా గ్రామఫోనురికార్డులలో పాడినవారని లోకవిశదమే వీరు పెక్కు నాటకములను వ్రాయించి క్రైస్తవ నాటకరంగమునకు వన్నెదెత్తురుగాక. దేవుడు వీరికి ఆయురారోగ్యైశ్వర్యముల ననుగ్రహించుగాకయని నా ప్రార్థన.

స్థలం: వెన్నవల్లూడి } ఇట్లు శ్రేయాభిలాషి
19—12—45 } యం. అబ్రహాం

పాత్రలు

—♦ పురుషులు ♦—

సంసోను	...	కథానాయకుడు
మానోహా	...	సంసోనుతండ్రి
దేవమాత	...	
సత్యమాత ... పురోహితుడు	...	సంసోను పెండ్లిగురువు
తిమ్నాతీయుడు	...	సంసోను మామ
సర్దారులు (ఇద్దరు)	...	ఫిలిస్తీయనాయకులు
యూదులు (ఇద్దరు)	...	యూదాదేశపుపౌరులు
పౌరులు (ఇద్దరు)	...	ఇశ్రాయేలీయులు
మంగలి	...	

భటులు (ఇద్దరు) మహమ్మదీయులు జైలుకావరులు.

—♦ స్త్రీలు ♦—

మనోరమ	...	సంసోను తల్లి
సరోజ	...	సంసోను భార్య
సౌగంధిక	...	సంసోను అత్త
వేశ్య	...	గాజాపట్టణపు వేశ్య
దెలీలా	...	శోరేకుపట్టణపు వేశ్య

సూచన:—పాత్ర లెక్కువగా నున్నను 12 మందితో దీనిని సులభముగ ప్రదర్శించ వచ్చును. ప్రథమాంక మంతయు ఒక బాలునిచే సంసోను పాత్రను వేయుంచ వలెను.

—:o:—

ప్రార్థన పద్యములు

—:o:—

[సెంటరు క్లాసు లందును యితర ప్రార్థన లందును పాడుకొనుటకు యుక్తములైనవి]

ఉ॥ ఆది నెవండు దేవుఁడను ♦ నా హ్వాయమున్ వహియించి యుండె, సృ
ష్ట్యాదిని భూత పంచకము ♦ నా పయి భూతములం విచిత్రమౌ
మాదిరి నిల్పె నెవ్వఁడ న ♦ నూన గుణాఢ్యుఁడు వాని సూనుఁడై
మేదినిపై దయానిధిగ ♦ మించిన క్రీస్తుని ప్రస్తుతింపరే.

చ॥ పరమ కృపాతిరేకమున ♦ పాపుల దుఃఖ విమోచనార్థమై
మరియకు బిడ్డవై జగతి ♦ మానిసివై జనించి, సు
స్థిర తర ప్రేమ మార్గమును ♦ తియ్యని మాటల బోధఁజేసి దే
వరసమ దివ్య తేజమున ♦ వర్తిలి నాఁడవు ఏసుసత్ప్రభో

మ॥ నవ నీతంబున కంటె నెక్కుడుగఁగా ♦ నన్వచ్చు నీ చిత్తమా
ర్దవమే యొల్లకుఁ గల్గు! బాధలకు సం ♦ తాపించి మోక్షంపుమా
ర్గ విశేషంబు నుపన్యసించుచును స్వా ♦ ర్థత్యాగముంజూపితీ
వవనిం నీసములేరి? యెన్నఁదగు దే ♦ వా! యేసుక్రీస్తుప్రభో.

ఉ॥ నీకరుణారసాతి భర ♦ నేత్రవినిర్గత కాంతులెంతయున్
జైకొన నీగభీరమృదు ♦ భాషలు వీనుల సోక వేడ్కతో
నీకమనీయమూర్తి తమ ♦ నేత్రములంగని పట్టివారలే
లోకమునందు మానవుల ♦ లోకడు ధన్యులు యేసుసత్ప్రభో.

శా॥ నీసౌజన్యము నీ మహామహిమనీ ♦ నిర్హేతుక ప్రేమయుం
నీసౌశీల్యము యిట్టిదట్టిదని వ ♦ ర్ణింపంగ నాకట్టిదా
ధీసామర్థ్యము లేదు; ఐనను దయా ♦ దీనాంతరంగుండనా
హా! సాకంగల పెట్టి వారలను దే ♦ వా! యేసుక్రీస్తుప్రభో.

శ్రీ అడ్డాడ.

———

శ్రీ జగద్రక్షకాయనమః

శూరసంసోను.

ప్రథమాంకము.

మొదటి రంగము.

[మనోరమ దోసిలొగ్గి మోకాళ్ళనూని ఆకాశమువంకచూచుచు]

1. కీర్తన: రాగం - మాండ్ జిల్లా - తాళం: త్రిశాల,
ఓదేవా! సుజనానంద పాహిమాం! ఓ.
దేవారావ - కరుణాసాగర!
పరంధామ - పాపహారి, ఓదేవా.

తండ్రీ! దయాపరా! నీవవాఙ్మానసగోచరుండవు, అమేయుండవు. అనంతుండవు. నీప్రభావ మగమ్యము.

తే. గీ. లీలలోకంబులెల్లను • నేలువాఁడ
వింత వింతల చెయ్వుల • వెలయువాఁడ
జీవులను తోలుబొమ్మలఁ • జేయువాఁడ
మించువేడుక తోడ నా • డించువాఁడ. 1

ప్రభూ! యెహోవా! నీకృపతొలఁగి యిశ్రాయేలీయులు ఫిలిస్తీయులకు బానిసలైరి. వారల నుండి మాకు విమోచనమే లేదా? ఇశ్రాయేలీయుల దాస్యవిమోచన కొఱకును, ఫిలిస్తీయుల సాధించుట కొఱకును నీపూర్వ ప్రభావమును మాపై కనుపరచవా?

చిరకాలానుగతమైన నాయీ కాంక్ష సంతానహీనురాలనగు నాకు, యిశ్రాయేలీయుల రక్షకమూర్తి యగు నొకబిడ్డ నొసంగినగాని తీరదు. నిస్సంతాననగు నాజీవితము పాడుపడిన గేహమునందలి దీపిక. చంద్రుడు లేని శోభారహితమైనరాత్రి.

సీ, అంటినఁ గందునా • యలరుల బంతినా
నెమ్మేను చేతుల • నిమురుటెపుడొ,
పాలబుగ్గలు చొట్టఁ బడ కేరి నవ్వుచోఁ
గాంచి సమ్ముదమునేఁ • గాంచుటెపుడొ,
చేతులల్లాడించి • శిరము తానెగయించి
ముచ్చట్లు చెప్పుచో • మురియుటెపుడొ,
కావుకావున నేడ్వ • గాని తత్తరపడ
వేడుకతో జోల • పాడుటెపుడొ,

తే. గీ. కటకటా! యౌవనంబెల్లఁ • గడచిపోయె
కోర్కెలెల్లను లోలోనఁ • గుంగుటయ్యె
బిడ్డ తల్లిని కాలేని • గొడ్డురాల
ఎటులసైరింతు నీబాధ • నేమిసేతు? 2

[దేవదూత ప్రవేశం]

2 కీర్తన:

శుభము లొనఁగూర్చితి ॥శుభ॥
అభవుని దీవన - ప్రభవమొందగ ॥శుభ॥
దేవదేవుని - దివ్యమహిమను
స్థిరముగ నమ్ముము - వీరమాతవు ॥శుభ॥

కల్యాణీ! శుభము. శుభము. నీప్రార్థన దేవుని చెవికెక్కినది. కొలఁది కాలముననే పరాక్రమా పేతుఁడగు పుత్రరత్నమును బడయుగలవు. నీవు యీనాటినుండి నియమబద్ధవై యుండవలెను. ఎట్లనిన.

తే. గీ. మధ్యసీపాయములనైన ♦ మత్తునిచ్చు
దా౯్ర్షరసమును నేనియు ♦ తాకరాదు
ఆరగింపకు మపవిత్ర ♦ మైనదాని
వ్రీసవమొందిడిదాఁక స ♦ ద్భక్తితోడ. 8

మనో:— దేవా! నేడుకదా, నాజన్మ పావనమైనది.

దూత:— ఓ అబలా! నీకు జన్మింపనున్న బిడ్డ అత్యద్భుత చరిత్రను వెలయింపఁగలఁడు. దేవుని యాశీర్వచనమును పొంది, యిశ్రాయేలీయుల ను ఫిలిస్తీయుల చేతినుండి రక్షింపఁగలఁడు. ఏమరక యీమాట వినుము పుట్టిన దాది అతని తలపై మంగలకత్తి పడరాదు. అట్లుపడిన, తన ప్రభావమును కోల్పోవును.

8 కీర్తన: చాయ: భజనసేరా - రాం.

మొహోవదేవ - దే—వ—॥మొ॥
సదమలమానస - సాధుశరణ్యా ।
స్వాశ్రితరక్షణ - చతురవిహార ।
నన్నుతిఁజేసెద - గా—వ—రా—వ ॥మొ॥
పతిత పావన - పరమోద్ధరణా ।
అంతకు, మూలము - నీవేకావ ।
భక్తలోక పరి - పాలదేవ ॥మొ॥

(దూత నిష్క్రమణ. మానోహ ప్రవేశం)

మానో:— ప్రాణేశ్వరీ! అలౌకిక జిజ్ఞాసాయుక్తవై యుంటివేమి? నేడు నిన్ను చూడ నాకే యాశ్చర్యమగుచున్నది. యెహోవ దివ్యమహిమ నేడు నీయందు ఆవిష్కరణము కానోపు. దేవీ! మొగమెత్తి యిటుచూడుము,

మనో:— నాథా! ఈనాడు చిరకాలవమైన మన యాకాంక్ష ఫలించినది. నేను యెహోవపేరట ప్రార్థన చేయుచుండ,

తే. గీ. దివ్యకాంతిని విరఁజిమ్ము • దేవదూత
మొట్టమొదటను కనుపించి • యింకముందు
ప్రభవ మొందును సత్పుత్రి • రత్నమొకఁడు
మనకు నగుచని వచియించి • మఱలిపోయె 4

మానో:—ఏమేమీ! దేవదూత సాక్షాత్కరించెనా? సత్పుత్రుని మనము పడయనోచెదమా? ఎంతధన్యులము. ప్రియసీ! సాక్షాత్కరించిన దేవదూతయింకేమియును చెప్పియుండ లేదా?

మనో:—చెప్పకేమి? పుత్రుని ప్రసవించుదాఁక అపవిత్రమైన వస్తువులు నేను తాకరాదనియు, ద్రాక్షాసవాది నింద్యమైన పానీయములు సేవించరాదనియు, బిడ్డపుట్టినదాది యతని తలపై మంగలకత్తి పడరాదనియు చెప్పెను.

మానో:—భాగ్యవతీ! మనమెంతయు ధన్యులము. నీవు చనుము. నాహృదయము కృతజ్ఞతా భరితమై దైవప్రార్థన చెల్లింప నిశ్చయించినది.

(మనోరమ నిష్క్రమించును. మానోహ దైవ ప్రార్థనచేయుట)

4 కీర్తన: రాగం - శంకరాభరణము. తాళము: ఆది
పరమాత్మా నీదు మహిమ - కనుఁగొనఁ నిలఁ నెవరితరము ।ప।
(సాకీన్) నినువిన - గతిగాన - ఈజగాన ।
ఇటుకానరావె - బిరాన। కనుఁగొనఁ నిలఁ నెవరితరము ।ప।

ఓదయామయా! నేటికి ధన్యులమైతిమి. నీవు తలఁచిన కార్యము కాకపోవునా? హే! పరమేశ్వరా!

సీ. లోకంబులెల్ల సు • శ్రీకంబులుగఁ జేయు
సామర్థ్యమున్ గల • స్వామి నీవ,
అఖిల జీవులకు నా • హారంబుఁ గల్పించి
దయతోడఁ బాలించు • దాతనీవ,

భక్తజనావళి • పాపముల్ దూలించి
వేగరక్షించెదు • వేల్పువీవ,
ఆదిమధ్యాంతము • లరయఁ గానఁగరాక
మూలమై వెలిగెదు • మూర్తివీవ,

తే. గీ. నీప్రభావంబు చింత్యంబు • నిస్తులంబు
వర్ణనముసేయ నేనెంత • వాఁడ దేవ
ఆశ్రయించెద నిన్ను నే • నహరహంబు
కాయకను చేకొనీసేవ • యోయెహోవ. 5

ప్రభూ! నీకెంతయు కృతజ్ఞుఁడను అమేయుండవగు నీకు అల్పుండనగు నేనేమిచ్చి ఋణవిముక్తుండ నయ్యెదను. శూరుఁడగు సత్పుత్రునిఁ బడయునట్లు వరమొసంగితివి. నీకర్పణంబుగ మేకనంజును కాన్క పెట్టెదగాక! చిత్తగించుము. హే! దయావరా!

5 కీర్తన: రాగం: హిం. తోడి తాళము. ఆది.

బ్రతుకేమధురముఁ జేసితిగా - నా ||బ్రతుకే||
ధన్యజీవినే నైతిని దేవ ||బ్రతు||
కన్నుల విందుగ • కనఁబోదునుగ ,
కన్నకొడుకును - కరుణాభరణ |బ్రతు|
కోరిన కోరిక | నేటికి తీరెను |
నాదగుభాగ్యము - పండెను దేవ |
నీసుధారసము - నింపుము దేవ |
దీనుల పాలిట - దిక్కికనీవె |బ్రతు|

(యవనిక వ్రాలును)

రెండవరంగము

[మానోహ మనోరమల ప్రవేశం]

మనో:—నాథా! మన సంసోను చాలదుడుకు వాఁడైనాఁడు. లేక లేక మనకీ వృద్ధాప్యమున కలిగిన బిడ్డ పూతచరిత్రుఁడైన మన మెంతయు ధన్యులము.

మానో:—ప్రియసీ! కాదని యెవరనఁగలరు, దినదినము పిల్లవానిపై వచ్చు పితూరీలు మనస్తాపమునకు కారణమగుచున్నవి, సంసోనును పిలువనంపి, బుజ్జగించి హితవు నుపదేశింపరాదా?

మనో:—ఆటలరంధిని పడిపిల్లవాఁడింటికే చేరకున్నాడు (తెరలో నుండి సంసోను వచ్చుచుండును) అడుఁగో! మన సంసోనే వచ్చుచున్నాడు, (ప్రకాశముగా) కుమారా! సంసోనూ! (అని పిలువ బాలసంసోను ప్రవేశించి)

బాలసంసోను:—తల్లి దండ్రులారా! వందనములు

మానో:—మాతపః ఫలమవని, కులవర్ధనుఁడవని నీపైగంపెఁడాశతో నున్న మమ్ము యిట్లల నిరుత్సాహపఱచెదవు? లేచినది మొదలు నీపై యెన్నికొండెములు వినవచ్చుచున్నవి. నీకు చెప్పి చెప్పి ప్రాణము విసుగుచున్నది. ఇఁకనైన బుద్ధిమంతుఁడవుకావా?

మనో:—నాగారాబుపట్టీ! వరాలమూటా! మన కేలరా యీ యుపఖ్యాతి?

ఉ. అల్లరిసేయకయ్యా, మరి ♦ యాడగనుండుట నేర్వుమయ్యా, నీ
విల్లెడ మంచివాఁడవయి ♦ యెన్నికగాంచఁగదయ్యా, దేవునిన్
ఉల్లములోనఁ జేర్చుకొని ♦ యుజ్వలతన్ విలసింపవయ్యా, నీ
వల్లనె యిశ్రయేలులను ♦ వంగడ మంతయు వాసిఁగావలెన్. 6

సంసో:—శా. అమ్మా! అల్లరిసేయనే? జెనుగునే? ♦ ఆర్యుల్ నన్నుగా మెచ్చరే?

మనో:- నమ్మా నమ్మను పొంది వంశమునకుణ్ ♦ సత్కీర్తి తేవన్న

సంసో:- నేనమ్మా యాశీల ఫిలిస్తు వంశజుల వ ♦ ర్వ్యాపట్టి పోకార్చెదన్,

మనో:- మమ్మున్ వృద్ధుల నెట్లునో మెదవో, అన్నా! వంశ సంవర్ధనా! 7

కుమారా! అతిలోక దివ్యమహిమా సమన్వితమైనది నీజననము. నీవు గర్భస్థుఁడవుగాక మునుపు దేవదూత నాకు సాక్షాత్కరించి నిన్ను గుఱించి నాతో కొన్నిమాటలను నుడివెను. అవేవన:-

తే. గీ: కదనరంగాన నుఱవడిఁ ♦ నెదిరితోడ
పోరునప్పుడైన పోదు నీ ♦ భూరిబలము,
గొఱిగినంతన నీతల ♦ క్షురికచేత
బలము సర్వంబువ్యయమౌను ♦ భద్రమయ్య 8

మానో:—నాయనా! వింటివికదా నీతల్లి మాటలు. మంగలకత్తి నెన్నడును నీతలపైకి చేరనీయకుము. యావజ్జీవిత మీదీక్ష వదలక జాగరూకుఁడవై మెలంగుము, (మానోహమరనోమల నిష్క్రమణ)

సంసో:—(స్వగతము) ఓహో! నేను దైవిక జన్ముఁడనఁట. ఫిలిస్తీయులనుండి యిశ్రాయేలీయుల పారతంత్ర్యమును పోగొట్టుట కవతరించితినఁట. (సోద్రేకుఁడై) ఓరోరీ! ఫిలిస్తీయులారా! మాస్వాతంత్ర్యమును పహరించితిరా?

చ. మెలవున నాక్రమించి బలిమిఁ ♦ మిమ్ముఁ మముం నందఱఁ బట్టిదాస్యశృం
ఖలలనిబద్ధుఁ జేసి కడు ♦ గర్వమునన్ కనుఁగాన లేని దు

ష్టుల మిమునేఁడె చంపెదను ♦ శూరుఁడనయ్యెద, పారతంత్ర్యశృం
ఖలలను ద్రెంచెదన్. కడు సుఖంబున మించెద, కీర్తిఁగాంచెదన్ 9
ఓరీ! ఫిలిస్తీయాధములారా!

ఉ. మాయెడఁ నాదినుండియును ♦ మత్సరముల్ వహించుచునా ఫిలి
స్తీయుల రూపుమాపకెటు ♦ తీరదు నావరితాపమిప్పుడే
నాయుధమాధముల్ తులువ ♦ లందరఁ బట్టి ఖరాసిచేతనే
కోయుదువారి గొంతులను ♦ కుయ్యిడ వారల దారలిండ్లలో 10

(ఫిలిస్తీయ పౌరులటు వచ్చుచుండ వారిని చూచి)

ఓరీ! ఫిలిస్తీయులారా! నా బారిఁబడితిరి. మీ రెక్కడకు పోఁగలరు? ఇప్పుడే హతమార్చెద. నిలుఁడు. నిలుఁడు.

6 కీర్తన. రాగం: మోహన—తాళం: ఆది,

దవాగ్ని కీలల ♦ దహింపఁబడు శల
భ వారమను మీ - స్వరూపముల్
భువిన్ గలుపుదున్ - నివారించు వాఁ
డెవాఁడు గలఁడీ - వసుంధరన్ ।దవా।
మదావళంబున - కెదుర్కొనెడు చీ
మదండుగతియౌ ♦ గదా మీబ్రతుకు
యిదేమిమ్ము సద - మదంబుఁ జేసెద
మదంబుచే నను - కనంగనైతిరి ।దవా।

పౌరులు:—నంసోను బాబూ! మేము నీపగవాళ్ళము కాము,

7 కీర్తన.

బాబు మాజోలికి రాకు ♦ నంసోను బాబుగారు ।బాబు।
ఫిలిస్తీయులము కాము - యిశ్రాయేలియులము ।బాబు।
1. నీసహవాసముచేయ - నిచ్చగించుచునుంటిమి ।
మాతో వైరము యేల - మన మంతా యొకటేగా ।బాబు।

సంసో:—[నవ్వుచు, పౌరుల భుజములపై దట్టుచు] సోదరులారా! క్షమించుడి. మీరే ఫిలిస్త్రీయులనుకొంటిని; నొచ్చుకొనకుడు.

1వ పౌరు:—బాబూ! మేము ఫిలిస్త్రీయులమైనచో మమ్ము చంపు వాడవేనా?

సంసో:—ఔను. ముమ్మాటికిని.

2 పౌరు:—ప్రభువులగు ఫిలిస్త్రీయులపై తిరుగంబడిన ప్రమాదము రాదా?

సంసో:—పిరికిపందలారా! అజ్ఞానపు మిన్నంకను మునిగియున్నారు. మూర్ఖులును నాస్తికులును అగు అఫిలిస్త్రీయులు, ఇశ్రాయేలీయుల నేలుట యెంతి తలవంపు? ఇకనైన కండ్లు తెరచి నడుము కట్టుడు. పోరాటమునకు సిద్ధముకండు. దాస్యమును మట్టు పెట్టుడు.

8 కీర్తన: చాతు: ప్రభుయేసు మహాతిప్రీతు:

జయలీలగా వినోదముందగా - జయమేంబడసెదను నాథా ।జ।
నావిశేషమా - పరాక్రమంబు - తెలియుంజేతునెపుడైన ।
వైరివిదళన విహారవినోదమె - ముదముగొలుపుగద నాథా ।జ।

(బాలసంసోను కీర్తన పాడుకొంటూ నిష్క్రమించును)

1 పౌరు:—ఒరేయ్! మన సంసోనుబాబు చూస్తుండగనే యెంత దొడ్డోడయ్యాడురా?

2 పౌరు:—దొడ్డోడుగా కేం? దేవుని వరానపుట్టేను. మనవంశాని వృద్ధ రించుతాడురా?

1 పౌరు:—పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది, ఎంత యేడ్పించుతున్నారుగా అఫిలిస్త్రీయులు?

2 పౌరు:—వారికి వినాశన కాల మాసన్నమైనది లే. వారి అంతు కనుకొనిగాని దేనిద్రపోడు, ఇగ మన సంసోను, తప్పక పగ దీర్చుకొంటాడు. ఇశ్రాయేలీయులకు నాయకుడౌతాడు కూడాను.

1 పౌరు:—సంసోను, సంసోను కాదురా! శూరసంసోను.

9 కీర్తన: జయగీతి

జైజైజై । శూరసంసోనుకు । జైజైజై । జైజైజై ॥జై॥
జయగీతములను । జయజయధ్వనులతో ।
జయశాలికి మేం । పాడెదము ॥జైజైజై॥

(తెరవ్రాలును)

శ్రీ జగద్రక్షకాయనమః

శూరసంసోను

ద్వితీయాంకము

మొదటిరంగము.

(తిమ్నాతు పట్టణ సమీపమునందలి ఉద్యానవనము. సంసోను ప్రవేశము)

పెద్ద సంసోను:—[మెల్లఁగా నడచుచు] తిమ్నాతు పట్టణమును సమీపించితిని, పట్టణ బహిరంగమునందలి యీవనమెంతయు మనోహరముగఁనున్నది. సూర్యాతపము తీక్ష్ణముగఁనున్నది. నా యాయాసము పోవనించుక విశ్రమించి తిమ్నాతుకు పోయెదగాక (విశ్రమించుచుండు)

సరోజ ప్రవేశం కీర్తన 10 వనవర్ణన, మాండ్ రాగము-ఆది.

ఆహా! ఈతరుగుల్మ లతాదులు - అందము చిందెడుగా ।
కనుంగొనగ - అందము చిందెడుగా ।ఆహా।

చల్లనినీడల సరసను జేరి - నేఁడుదీరనే సేవించెదను ।
చిగురుటాకులు తిని - పొగరున కోకిల ।
కూహూకోకోయని పలుక। ఆహా।
పరుగున పోయి కననగు నాహా ।
ఆపొదమాటున - వదలనితమితో ।
మెలఁగెడు నొకపిక - ములజంట ।
కలకల నాదం బొనరింపన్ ।ఆహా।
[సాకీ] హే! వినమిత, వినుత, రసాల తరుజాల ।
పరిమళ, మిళిత, కుసుమసుధామయలోల ।
హే! సురభిసుమనోజ్ఞ, వికసిత వల్లరీజాల ।
ఇందలి హాయిని కెందును లేదు ।
వనము చెల్వము రంజిలఁజేసె ।
కోవెల "కో" యని కూయుచు ।అహా।

సంసా:—(నిద్రనుండి లేచి తనలో) ఎక్కడ దీగాంధర్వధ్వని? తేనె సోనల కన్నతియ్యనై హృదయమున హ్లాదము మొనఁగూర్చుచున్నది (సరోజవైపు చూచి) అదిగో! ఆలేతమావిగున్న నల్లుకొనిన మాధవీ పొదమాటున విహరించు యాచేడియదే కాఁబోలు యీగాన నిస్వనము.

చ. సురభిసమగ్రమైదనరు ♦ సోపుఁ దోమిన మోమునందు సుం
దరమగు వెన్నెలందె గదు ♦ తళ్కుల పొదరులద్ది, వ్రిక్కగా
విరచితమైన పాపటయు ♦ వీనులలోలకు లొప్పుచుండ, నా
గరికల మిన్న చెన్నుఁగన ♦ కన్నుల పండువునయ్యె నెంతయున్ 11
అహా! ఏమీ ఆసోయగము!

మ. అరరే! సోగమెఱుంగు కన్నుగవతీర ♦ య్యారె! కెమ్మోము సౌ
రరరే! క్రొన్నెల నెన్నునెన్నుదురు పెంప ♦ య్యారె! కెమ్మోవిసొం
పరరే! కాంచనమున్ హసించు మెయిడా ♦ లా లేమ యుల్లాసగా
వరియింపన్ గలవాఁడెధన్యతముఁడా ♦ భాగ్యంబు సామాన్యమే12
ఆజవ్వని యెవ్వతియో తెలిసికొని వచ్చెదగాక (సమీపించి)

ఉ. ఎవ్వరిదాన వీవిపుడు ♦ యెవ్వని ధన్యుని జేయనెంచితో,
జవ్వనవు ధనం బొసఁగి ♦ సంతసముగ ఘటియింప నెయ్యెడ
యెవ్వఁడు నీదయారసస ♦ మృద్ధికి పాత్రుఁడో, నీయుదంత మా,
జవ్వని! కర్ణముల్ దనియ ♦ సర్వముఁ దెల్పుము సత్వరంబుగ 13

ఓలావణ్యావతీ! నీపవిత్రనామాక్షరము లెయ్యవి? నీతలిదండ్రు లెవ్వరు? నీధన్యవృత్తమును నేను వినఁదగుదునా?

సరో:—జగన్మోహనుఁడవగు నీవు యేకాంతవాసినులగు కాంతల పరిచయమునకై వచ్చిన నీవెవ్వరవో ముందు నాకు తెలియ వలదా? బంగారము వంటి నీశరీరచ్ఛాయ గమనాయాసమున కసుగందినది. సుకుమారుఁడవగు నీవిచ్చోట నాసీనుఁడవగుము

సంపో:—మోహనాంగీ! నీమాటలు సుధామయములై హృదయంగ మగుచున్నవి,

సరో: — ఒంటరిగ నున్న స్త్రీలను పలుకరించు పద్ధతియాయిది?

సంపో:—నీవృత్తాంతమును తెలుపక వలపించి ఊరించుచుంటివా?

సరో:—అవివాహితయైన స్త్రీకి సన్నిహితులగుటకు మగవారెంతకై నను స్వతంత్రులు.

సంపో:— నేనును అవివాహితుఁడ ... ఆలేత మావిగున్నను, మాధవీ లత యెట్లలముకొన్నదియో చూడుము.

సరో:—(సిగ్గుతో) ఔను. మాధవీలతవలె స్త్రీ, పురుషు నాశ్ర యించును.

సంపో:—మనోహారిణీ! పరస్పరాశ్రయమునకు పోలిక నివ్వరాదా? అయిన, నీతల్లిదండ్రు లెవ్వరు?

సరో:—తిమ్నాతు పట్టణవాసియగు ఫిలిస్తీయుని కొమరికను. నా పేరు సరోజ.

సంపో:—అయ్యో! ... ... (ఆలోచించుచుండును.)

సరో:—ఏమీ! ఆలోచించుచున్నారు?

సంసోను:—ఆలోచించవలసియే వచ్చినది. నేను యిశ్రాయేలీయుం డను. పేరు సంసోను.

సరో:—అయ్యో! ఇశ్రాయేలీయుఁడవా? విరోధివంశజుఁడవు గాన యెట్లు సాధ్యమగును? దైవవిధి యెటులున్న అటుల జరుగక మానదు.

సంసో:—తరుణీమణీ! అటుచూతుము. ఆనూమినీయు మాధవియు నొకే తెగకుఁ జెందినవియా? సర్వాంగ సుఖనూనఁదేలు వాని ప్రేమానుబంధమును చూతుము?

సరో:—నేనస్వతంత్రను నాతల్లి దండ్రుల యిష్టము కావలెనుగదా. పోయివచ్చెద.

[తెరవాలును]

రెండవ రంగము

(సరోజ శయనాగారము)

సరో:—(స్వగతము) కటకటా! లోకమున నెంతగాలించినను, నా తండ్రి నాకనుకూలుఁడైన వరుని సంపాదించ లేకపోయెను. సకల లక్షణ సంపన్నుఁడును, సర్వాంగ సుందరుఁడు అగు, అనుకూలుఁడైన ప్రియుని యీనాఁడు పొందఁగల నసుకొనిన చో దైవము నాకన్యాయముఁజేసె పోనీ... ...నాప్రియుఁడు ఫిలిస్తీయుఁడై జన్మింపఁగూడదా? ఇశ్రాయేలీయునిపైననే నా యనురాగమేల నిబద్ధమయ్యెను. ఇంతకును మాదాంపత్య మెట్లును సంఘటితమగు విధము కన్పించదు విద్వేషులగు యిశ్రాయేలీయు ఫిలిస్తీయవంశములు పరస్పర సౌహార్ద్రమునఁ గలయుట సంభవము. నాతల్లిదండ్రులను ఒప్పించుటయు దుర్లభము. ఒకవేళ నాయందలి ప్రేమాతిశయమున నావా రంగీకరించినను ఉభయవంశములు పౌరవులు మాని యెట్లు

కలియఁగలవు? ఎందుకీయడియాస? నాప్రియునకు లగ్నమైన హృదయము నెట్లు మరల్పఁగొందును? నావిఫలయత్నమును, స్మరించుకొని యెంత మఱువనెంచినను ప్రియునిపైఁగల యాశ అనురాగము విస్మరింప సాధ్యముగాకున్నది.

ప్రభూ! ఘటనాఘటనా సమర్థుండవగు నీవే శరణ్యుఁడవు. నన్నావరించిన యీనిరాశయను చీకటికి వెలుఁగువై దారిఁ జూపెదవో? లేక అంధకారమను సముద్రమున ముంచివైచెదవో? సర్వము నీదేభారము. (అని సరోజపాన్పుపై పరుండును. సౌగంధిక ప్రవేశం)

సౌగం:—తల్లీ! తల్లీ! సరోజ! (అని లేపగా సరోజ లేచికూర్చుండును)

సౌగం:—తల్లీ! ఎప్పుడును శయనాగారమును వీడక యేకాంతముగ పరధ్యానమున కాలము గడుపుచుంటివి. యుక్తవయస్సు వచ్చినదాది, నేనును నీతండ్రియును తహతహలాడుచుంటిమి. మన బంధువులు చెప్పిన సంబంధములందొక్కటియు నీకాకర్షణీయముగ లేదు. మఱి నీహృదయనాధుడెవ్వరోకదా?

చ. ముడువవు క్రొవ్విరుల్ తలను, ♦ ముచ్చటలాడవు అన్నమేమియుం
గుడువవు, నీరముం గొనవు ♦ కూరిమిమీరఁగ నాటలాడఁగా
గడగవు బోటులం గలసి, ♦ కల్కిరో! నీదు మొగంబుఁజూడఁగా
నెడదవిచారమేదొజని ♦ యించిన చందముఁ దోఁచె నీమొదటం 14

అమ్మా! నీమనస్తాపమేదియో నేనెఱుఁగఁదగదా?

సరో:—నాకట్టి మనస్తాపమును లేదు.

సౌగం:—లేదనిన సరిపోవునా? చిఱునవ్వు వెన్నెలలతో యింటిని వెల్లవేయు నీముఖేందు బింబము విషాదమేఘావృతమైనది. నీతలఁపులోని చిక్కులెయ్యవియో నాకెఱుకపరచుము.

సరో:—తల్లీ! మనపట్టణ సమీపమునందలి ఉద్యానవనము నందొక నాఁడు నేను విహరించుచుండ, అసామాన్య పరాక్రమ తేజో విరాజితుఁడును, బాహుబల సమగ్రుఁడును, స్ఫురద్రూపి యును, అవివాహితుఁడును అగు ఒకానొక యువకుఁడు నాకం టఁబడెను. చూచిన దాది నాహృదయమతని యందే లగ్న మయ్యెను.

సాగం:—అయిన, మన మెంతయు ధన్యుల మేకదా!

సరో:—కాదుతల్లీ - ఆయువకుఁడు జోర్యాని వాసియగు మానోహ కుమారుఁడు, పేరు సంసోను. ఇశ్రాయేలీయుఁడట.

సాగం:—ఇశ్రాయేలీయుఁడా? అయిన, అందని వఁడ్లకు అఱ్ఱుల చాచెదవు?

సరో:—అందకేమి? అతనిష్టమే.

సాగం:—ఇశ్రాయేలీయుఁడుకదా!

సరో:—అందుచే నేనీ పరితాపమునఁ బడి కుమిలుచు నిశ్చయించితిని. నీతో చెప్పలేక పోవుచుంటిని.

సాగం.—

శా. మాయమ్మా! చెవిఁజేర్చు నాపలుకు ని♦ మ్మాక్కట్టిఁ దలంపేల, యి
శ్రాయేలీయులు బానిసల్ మనకు త♦ త్సంబంధ బాంధవ్యముల్
హేయంబౌ, మన సంఘమందొకని నీ♦ యిష్టాను సారంబు, వా
లాయం జేర్పఁడఁ బెండ్లిగాఁదగును చె♦ల్వా! బంధుసమ్మాన్యతన్ 15

సరో:—అనురక్తుల ప్రణయశుద్ధి నెఱింగక అంతఃకరణము అణఁగ ద్రొక్కుకొనుమని యెదవు. తల్లీ! అదెట్లు సాధ్యము?

ఉ. ప్రేమరసప్రవాహమున ♦ వీచికలై తనరారు కోర్కెల
మ్మా! మితిమీరఁ బారెనిఁక ♦ మానసగంజాలను వాని పొందు నా
కామితముగా ఘటింపుమటు ♦ గాని యెడన్ మదనాగ్నికీలలన్.
వేమఱు మ్రగ్గుదాన నిను ♦ వేడెద దాపఁగనేల తెల్పితిన్. 16

సాగం:—తల్లీ! నీనిశ్చయమటులైన నీతండ్రితో జెప్పి ఒప్పించెదను.

(యవనిక వ్రాలును.)

మూఁడవరంగము

(సంసోను మానోహామనోశమలు ఆసీనులైయుందురు.)

మానో:—కుమారా! తిమ్నాతు పట్టణము వెళ్లినదాది నీవు పరాధీన చేతస్కుఁడవై జెంగఁగొనిన వానివలె కన్పడుచున్నావు. తొల్లిఁటివలె మనస్సువిప్పి మాటలాడవు. కలకలలాడవు. కారణమూహింపకుంటిమి.

మనో:—ఔను. ఆహారవిహారముల యందును యెంతో వ్యత్యాసము కలదు. కుమారుఁడు క్రమముగ చిక్కిపోవుచున్నాడు.

మానో:—నాయనా! నీవిటులుండుటకు కారణమేమి?

సంసో:—తండ్రీ! తిమ్నాతు పట్టణసమీపమునందలి ఉద్యానవనమున ఫిలిస్తీయుల యువతిని చూచితిని. ఆ తలోదరి నాహృదయము దొంగిలించినది. ఈవిషయము మీతో చెప్పుటకు వెరచుచుంటిని.

మానో:—

శా. ఏరాతండ్రి! విరోధికన్యకనుసీ ♦ వేరీతి వాంఛించెదో?
క్రూరుల్ ద్వేషుఖ గర్వదర్పితమతుల్ ♦ క్షుద్రస్వభావోన్నతుల్
కారేవారలు; వారికిఁ మనకునై ♦ క్యంబెట్లు సంధిల్లునో
లేరే చక్కని కన్యకల్ మనలో ఆ ♦ లీలావతిఁ బోలరే! 17

సంసో:— తండ్రీ!

తే. గీ. మృదువులైనట్టి తీగెలు ♦ రెండుఁగలసి
అల్లుకొనునట్లు; నాహృద ♦ యంబుదాని
హృదయమును రెండు నేకమై ♦ యనసెఁగాన
యితర మేదియు మదినినే ♦ నిచ్చగింప. 18

మానో:—అటులనా! నీనిశ్చయము నేడే తిమ్మాతుకు ప్రయాణమగు
దము. సిద్ధముగ నుండుము, (సంసోను మానోహామనోరలుము
తెరలోనికి వెళ్ళి మరల రెండవ ప్రక్కగా ప్రవేశింతురు)

సంసో:—తల్లిదండ్రులారా! అల్లదే తిమ్మాతు పట్టణము. ఈభయంకర
రాటవిని దాటిన మన మాపట్టణము చేరఁగలము. మీరీ
చెట్టుసీడను విశ్రమింపుడు. నేనల్లంతదూరముస పోయి (వన్యఫల
ములను గొని వచ్చెదను (మానోహామనోరములు ఒకప్రైపున
విశ్రమింతురు సంసోను మరొక ప్రక్కను వెళ్లుచుండును.
తెరలో సింహగర్జన) ఏమది! సింహగర్జనవలెనున్నది. అదిగో! నామీా
దకేవచ్చుచున్నది.

తే. గీ. ఓమృగేంద్రమ! నామీద • నుఱికెదీవు
కండక్రొవ్వన; నివుడెనీ • గండడంతు
చెండివేసెద నిను మహో • ద్దండలీల
దైవబలమున విహరింతుఁ • దలకఁబోను, 19

[తెరలోనికి పోయితిరిగి వచ్చి ఆయాసము నభినయించుచు]
ఆహా! దైవావేశ పరవశుఁడనై ఈసింహరాజమును మేకపూ
నను చీల్చు విధమున రెండుగా చీల్చిచెండాడితిని. (తల్లిదండ్రులను
సమీపించి] జననీ జనకులారా! లెండు. ఫలములను తెచ్చితిని.
భుజించి పయనము సాగింతము. (తెరపడును)

నాలుగవ రంగము
కళ్యాణమంటపము.

(సరోజాసంసోనులు, మానోహామనోరములు, సౌగంధికా
తిమ్మాలీయులు మతికొంద రుందురు.)

11 కీర్తన: [సరోజా సంసోనులు తప్ప అందఱు పాడవలెను)
జయజయజయ • నవమోహన - సర్వలోక సుందరాంగ ॥జ॥
మాధుర్యవచో విలాస - సౌందర్య సరోజనాధ ।

మంగళసౌధ – మూపాలక ॥జయ॥

(సత్యదూత లేచి వధూవరులకు రొండు దండలిచ్చి ఒకరిచే మరి యొకరికి వేయించును]

సత్యదూత:—నూత్నవధూవరులారా! శుభాశీస్సులు. పరస్పర ప్రేమావలోకిత ప్రణయపులకితులై మనియెదరుగాక! చిరాయురారోగ్యైశ్వర్య సత్సంతాన స్థితులజ్ఞలంగి వెలంగెదరుగాక!

కుమారా! సంతోషూ! గార్హస్థ్య జీవితరంగము నందీనాడ డీవడుగు పెట్టితివి. నీయాశాలత లిందే ఫలింపవలెను. అల్లారు ముద్దుగ తల్లి దండ్రుల మాటున యింతదనుక పెరిగి ఆత్మీయుఁడవునీవేనని వచ్చిన యాతన్వంగిని నెట్లుసంరక్షించుకొని మెదవోకదా!

ఉ. చూడఁగదన్న జీవనపు ♦ శోభన సంపద సర్వమీమెలో
నేడు మొదల్ల దీయమగు ♦ నీయమెలర్పఁ నెసంద మేలునా
జోడిమిఁదీవ లై పెనఁగి ♦ పుష్పఫలంబుల నీవు గావుతన్
పాడఁగదన్న సంస్కృతిని. ♦ బండిన నవ్వునఁ గూర్మిఁగీతికల్ 20

తే. గీ. దేహమందలి జీవమీ ♦ తీవెబోఁడి
సర్వజీవన చైతన్య ♦ సరణి యీమె
వంశమణివృద్ధి మూలమీ ♦ వారిజాక్షి
కాన, నీమెను నీపట్లు ♦ గారవింతొ 21

కుమారీ! సరోజ.

ఉ. అరయభర్త సద్గతుల ♦ కన్నిటికీ మొదలౌగదమ్మ సం
సారప్రమేయ ప్రేమరుచి ♦ సర్వము నాథునికీగదమ్మ, స
ద్గారవజీవనంబు నద ♦ గాంచి మనఃంగదవమ్మ, సత్కృపా
సారముఁ జిల్కికల్కిరిడి ♦ సాసమ బీదల నెల్లనమ్మరో. 22

దంపతులారా!

తే. గీ. తీరమందున గ్రుచ్చిన ♦ దారమట్లు
పాలఁగలసిన నీరంబు ♦ వగిదిదోవ

జతచేపుపా త్రిన కట్టల ♦ జరిన మిరిగి
సఖ్యభావన జీవన ♦ సరణిమనుడు. 23

సభాసదులారా! దాంపత్య ధర్మమెంత ప్రశంసార్హము.

తే. గీ. తటిగి పోకుండ మధుపాత్ర ♦ దాల్చు తరుణి
తాగిమధువుల కొసరును ♦ తరుణుడెపుడు
నిత్యమున్ క్రొత్తసాబగులె ♦ నిత్యము గ వ
సంతఋతువె, దంపతుల సం ♦ సార మహహా! 24

ఈదంపతుల సమైక్యత వలన యిశ్రియేలీయు ఫిలిస్తీయు వంశములుద్ధరింపబడినవి. పరస్పర విద్వేషములను విస్మరించి సఖ్యభావమున సమకూడిరి. ఇరుగు పొరుగున జీవించు నీరెండు తెగలకునుశాంతి భద్రత లొనగూడినవి. ఇట్టి వివాహములే పెక్కుజరిగి కళ్యాణ వరం పరలు కురియుగాక!

(12 కీర్తన: కమానరాగం - ఆదితాళం. (అందరు పాడవలెను.]

మంగళం - మంగళం - మనసరోజ సంసోనులకు |జయమంగళం|
ముగ్ధమోహన - విలసన మొప్ప - ప్రణయసుధలను పెరిపింపగను
ప్రణయబంధము ♦ దృఢముగ బిగియగ |
మంగళ - మాలిక - లోలన - హారతి | మంగళం |
జయమంగళం | శుభమంగళం|

(పైపాట పాడుచుండగ తెరవ్రాలును. సరోజా సంసోనులు
(కీర్తన పాడుకొంటూ చెట్టాపట్టలతో ప్రవేశం]

18 డైలాగ్ కీర్తన : మాండ్ రాగము : ఆదితాళము

ఇద్దరు:—ఆనంద మయమేగా - జీవనమంతా |ఆనంద|
సంసో:— కాలమంతా - గడువుదామా|
ప్రేమబంధము - బిగియజేసి|

సరో:—రాగలతలు పూలువూయు - దండలు గుచ్చి తాల్చుదాము
ఇద్దరు:—ఆనందమే - ఆనందమే - ఆనందమయమేగా॥

[చెరియొక పాదమును పాడదగిన డైలాగ్ పద్యము]

చం. అలిమరలేని కూరిమిని ♦ హాయిచెలంగ మెలంగు చుందమా
దరులొరయంగ ప్రేమించుమను ♦ సారసవాహిని తేలిపోదమా
కరమను రాగవల్లి నిటు ♦ కల్పనచేయుచు పెంచుచుందమా
సరసపు జేరి నిర్వ్యరము ♦ సాగిలి పోదము కోదు నీడగా 25

(చెట్టాపట్టేలతో నిష్క్రమింతురు. పౌరుల ప్రవేశం)

14 కీర్తన.

ఎంత ఆయాసముగ - నున్నదిరా మనకు
ఎంత ఆనందముగ - నున్నదిరా బాబు ।ఎంత।
సంసోను పెండ్లికి - ఏడు రోజులు విందు ।
పప్పొద్దుజూచిన - పప్పు పరమాన్నంబె ।ఎంత।
నేతిగారెలతో - మన మారగించుదాం
నేతికూరలతో - మనమారగించుదాం ।
పప్పుపచ్చళ్లను - మనమారగించుదాం ।
గారె బూరెలను మనసారగను తిని ।
సరోజ సంసోనులకు - జయజయని పాడుదాం ।ఎంత।

1 పౌరు:—అబ్బబ్బ! ఏమి పెండ్లిరా బాబు

2 పౌరు:—ఎన్ని పెండ్లిండ్లో చూశాముగాని యింత వైభవంగా యెక్కడైనా జరిగిందా! ఏమి పిండివంటలు! ఏమి కూరలు! పొట్టలో ఖాళీ లేదు కానీ యింకా తినాలని వుంది.

1 పౌ:—ఓరి పప్పు ధప్పళం. ధర్మపిండం దొరికితేసరి. ఊపిరాడక కండా యెక్కించుతావ్: కూరోస్త్రా కూరోస్త్రా (కూర్చొనలేక పోవును]

2 పా:—పొట్టనంగవద్దురా. అబ్బా! ఆయాసంవేస్తాంది. వరుసగా పోశారు నెయ్యి కళ్ళు కాగుదామంటే ఖాళీలేదు పొట్ట ఉబ్బుతుంది.

1 పా:—ఓరివెధవన్నరా! తేరతిండి దొరికిందని కడుపు మానం ఎరుగకుండా తింటే యేమౌతుంది?

2 పా:— ఏడ్చేవు లేవోయ్! నన్నంటావుగాని నీవేనా తక్కువతిన్నది.

1 పా:—తిన్నన్నానుగాని నాకూ పొట్ట వంగడం లేదురా. ఏమిభక్ష్యాలం ఏమి అప్పడాలు ఏమిగారెలు ఏమిబొబ్బట్లు గుమ్మున వాసన కొట్టినాయి. ఖాళీలేదుగాని యింకొక్కటు వేద్దామనుకొన్నా

2 పా:— ఒరేయ్! లడ్డూలు మూటగట్టుకు రాకపోయావుగదా?

1. పా:—ఇంకా యేడురోజులుంటే యిప్పుడే యింత ఆయాసపడితే యేలా? "అజీర్ణం భోజనం విషం అన్నారు పెద్దలు" కాబట్టి అజీర్ణరోగం పుట్టకుండా చూచుకోవాలి, మనమెంత తిన్నా.

2 పా:—మీపెద్దలట్లా అంటే, మాపెద్దలేమన్నారో చూచావా?

1 పా:—మీపెద్దలౌకరు మాపెద్దలౌకరునా? పెద్దలంటే అందరికి పెద్దలే. అయినా యేమన్నారో చెప్పు మీ పెద్దలు,

2 పా:— ఏమన్నారా? ఓపిక చేస్తే ఒంటికి మంచిదన్నారు.

1 పా:—ఏడ్చేవ్! ఈవేళాకోళాలకేమిలే. పెండ్లికొడుకు తరఫున మనమెంతిన్నాముగాని పెండ్లికూతురు తరఫువాళ్లు మొంత మందివచ్చారురా! వాళ్లతిండి వాళ్ళపాడైపోనూ పెద్దఅబోతులల్లేవున్నారు. సర్దారులట వాళ్లదుంపతెగ వాళ్ళనుచూస్తే ఎనుబోతులల్లే వున్నారు. నిజంగా నాకు భయమేసింది. ఏనుగులాంటోళ్లుగదా వాళ్ళు నేనక్కడ చూశాలా వాళ్లాంటి ఎనుబోతుల్ని, నీలాంటి తిండిపోతున్నీ.

2 సే:—వాళ్ళు యేమనుకుంటేతే యేంరా! మన సంసోను సింహాన్నిచీల్చి. వాళ్ల విషయం మనకెందుకుగానీ మనవిషయం చూచుకొం దాము. "పెట్టికి వెనుక భోజనానికి ముందు" అన్నారు కాబట్టి ముందుగా వెళ్దాము పద,

1 సే:—నిజమే. పద పోదాం,

(సంసోను తన తల్లిదండ్రులతో తిమ్నాతునుండి జొర్యాకు ప్రయాణముగుట)

సం: సో:—జననీ జనకులారా! మన మొక మజిలీవచ్చితిమి. మన జొర్యా పట్టణము యింక చాలదూరమునకలదు. మీరిందు విశ్రమించుడు నేనటుపోయి ఆహారమును వెదకి తెచ్చెదను. (మానోహామనోరమ లోక వైపున కూర్చుందురు. సంసోను కొంతదూరము నడచి ఒక వైపు చూచుచు) ఓహో! నేను చంపిన సింహరాజపు కళేబరమయ్యేది దానిని సమీపించి చూచెదగాక! (తెరలోనికి పోయి ఒక దొప్పలో తేనెను నింపుకొని తాను తినుచు ప్రవేశం) నాచే హతమైన ఆసింహాకళేబరము నందే యొంతటి పెద్ద తేనెతుట్టె పట్టినది. దానిని దులిపి సంపాదించిన యీ తేనె యెంత రుచిగా నున్నది. రుచిగానుండుట యేకాదు: మాకందఆకును సరివడు తిండియైనది. ఇదే నాతల్లి దండ్రులకు సమర్పించెదగాక. (వారిని సమీపించి)

తే. గీ. అమృతంబును జేయుగా ♦ నమృతంబుఁ
ననఁగ నొప్పారు తేనను ♦ తనివితీర
త్రాగవలయును హో తల్లి ♦ దండ్రులార!
హాయి సమకూర్చి గమన ప్రయాస మడఁచు 26

(తల్లి దండ్రులకు తేనె నిచ్చును. వారు త్రాగుదురు)

మానో:—కుమారా!

తే. గీ. ఎచట లభియించె తండ్రి! సీ ♦ కిట్టి మధువు?
యిక్షురసమును చక్కెర ♦ సీవశించు
రుచివిశేషంబు గలదిది ♦ రూఢిగాను
పోయిగల్గెను గమన ప్రయాస ముడిగె 27

సంసో:—తండ్రీ! ఇది నాకు అదాత్రలో పునకు సమీపమునందలి వనములో లభించినది. ఇంక మనము పోదమా?

(సాగిపోదరు. యవనిక వ్రాలును)

శ్రీ జగద్రక్షకాయనమః

శూర సంసోను

తృతీయాంకము

మొదటిరంగము.

(సరోజా సంసోనులు, తిమ్నాతీయుడు, సౌగంధిక, సర్దారులుందురు)

సంసో:—బాంధవులారా!

ఉ. వందన మాచరించెదను ♦ భవ్యగుణాకరులార మీకు, నా
విందుకు మీరలందరును ♦ వేడుకతో దయచేసినారు, నా
యందలి స్నేహభావమున ♦ కంజలి వెట్టెద మీకు స్వల్పమౌ
విందు పదింతలౌ పగిది ♦ వేడ్కను జేకొనరయ్య మన్ననన్. 28

1 సర్దా:—మీ స్నేహభావమున కెంతయు మేము కృతజ్ఞులము.

సంసో:—ఈవినోద సమయముననే నొక వినోదమగు ప్రశ్న మీకు వేయుదును. గడువు ఏడు దినములు మీఫిలిస్తీయ యువకుల లోనే రేని యీకట్టుకథను విప్పఁగల్గినచో, ఎక్కువగు మీరు. మేధావులే,

2 సర్దా:—[ఉద్రిక్తుఁడై] ఏమిటి? గడువేమి దినములా? ఇశ్రాయేలీయులవలె పట్టి వాగాడంబరులుగారు ఫిలిస్తీయులు.

1 సర్దా:—వేయరాదా కథ! ఎందుకీ హేళన?

సంసో:—నేను కథను వేసెదను. మీరు కథను విప్పలేక పోయినచో?

2 సర్దా:—పందె మొడ్డుము.

సంసో:— అటులనా? నాకథను మీరు విప్పలేక పోయినచో నాకు ముప్పదినార బట్టలను ముప్పది దుస్తుల నియ్యవలయును. మీరు విప్పినచో,అవి నేను యిచ్చెదను పందెమునకు మీరొప్పు కొంటిరా?

1 సర్దా:—ఆ. సమ్మతించితిమి ముమ్మాటికి.

సంసో:—అయిన,

తే. గీ. మనలతినిరెంతు బలమైన ◆ దానినుండి
తియ్యదనమునఁ జెనలేని ◆ తిండివచ్చె;
బలము గలదేది? తీపేది? ◆ పలుకవలయు
యేడు దినములు మాత్రమె ◆ గడువుమీకు 29

2 సర్దా:—ఈప్రశ్నకు తల తోఁకయు కన్పించుటలేదు.

1 సర్దా:—ఈకథలో నిజముగ భావముండెనా? మనల నవమానించుటకా?

2 సర్దా:— గడువేదినములు కదా! ఆలోచించి చెప్పెదము. పోయి వత్తము (యవనివ్రాలును. తిరిగి సర్దారుల ప్రవేశం]

1 సర్దా:—ఎంత యోచించిన కథ భావము గోచరమగుటలేదు. మనలో నొక్కరికిని తోఁచక పోయె. రేపటితో గడువునిండును.

2 సర్దా;—కథకు భావమే లేదు మనలను పరాభవించుటయే అతని సంకల్పము.

1 సర్దా:—భావము లేకపోయిన అతని కథను అతనైన విప్పి మనకు నచ్చ జెప్పవలయును గదా! కావున కథలో భావమేకలదు.

2 సర్దా:—అట్లైన నాకొక యుపాయము తోచుచున్నది. సంసోను భార్యవద్దకు పోయి ఆమెను బెదరించి యెట్లైన ఈకథభావమును ఆమె తన భర్తవల్ల తెలిసికొని మనకు చెప్పునటుల చేయుదము.

1 సర్దా:—నీవు చెప్పినది బాగున్నది. మనమిప్పుడే ఆమెను సమీపించుదము.

(సరోజ తన యింటి యందుండ సర్దారుల ప్రవేశం]

సరో:—ఫిలిస్తీయ సర్దారులారా! మీరాకకు కారణమేమి? ఇటు కూర్చొనుడు.

2 సర్దా:—కూర్చుండుటకేమి? నీతో పెద్ద పనికలిగి వచ్చితిమి.

సరో:...నావల్ల నేమి కాగలదు?

1 సర్దా:—నీవల్లనే కాగలదు.

2 సర్దా:—నీభర్త విందు సమయమున మాపైకథ వేయుటయు యేడు దినములలో మేము దానిని విప్పఁజూనుటయు, పందెము నిర్ణయించుకొనుటయు నీవెరిగినదియే కదా!

సరో:—ఔను. మీపైకథవేసి సందులకు ప్రతిదినము నేను ఆందోళన పడుచుంటిని.

1 సర్దా రేపే కథను విప్పవలసిన దినము. కథభావము తెలియుటలేదు. ఫిలిస్తీయు లందరకును పరాభవము కలుగనున్నది.

2: సర్దా:—కాబట్టి నీభర్త నెటులైన మచ్చికచేసి యీరాత్రి ఆకథలోని రహస్యమును తెలిసికొనుము.

సరో:—అయ్యో! అదెట్లు సాధ్యము. ఆయన చాల గడుసరి నిబ్బరముగలవాడు ఆయన వల్ల నేను తెలిసికొనలేను.

1 సర్దా:—తెలిసికొనలేక పోయిన కానిపక్షమున నిశ్రేయసీయమునకు మమ్ము పాదాక్రాంతుల మగుమనియెదవా?

2 సర్దా:—సరోజా! ఇన్నిమాటలేల? నీవు తెలిసికొనలేక పోయినచో, ఫిలిస్తీయుల పరాభవమునకు నీవేకనుక:—

తే, గీ. నిన్ను నీవారినందఱ ♦ నేడుచంపి
పరిభవాగ్నిని చల్లార్చి ♦ పగను దీర్చి
ఘనుఁ బంధించి నిను మేము ♦ నాథుఁజేసి
పట్టినించెద నిచ్చేము ♦ పెట్టఁగలము 80

సరో:—(భయముతో) తెలిసికొనుటకై ప్రయత్నించెదను.

1 సర్దా:—ప్రయత్నించుటకాదు ప్రయత్నము నెరవేరదేని, నీకు ప్రమాదము తప్పదు.

2 సర్దా:—రేపే మరల వచ్చెదము. తెలిసికొనలేక పోయినచో, రానున్న ప్రమాదమును తెలిసికొనుము (సర్దారుల నిష్క్రమణ)

సరో:—(తనలో) హా! దైవమా! మొదటి నుండియును మాప్రేమాను బద్ధజీవనమున కాటంకము లేగదా! ఇశ్రయేలీయుని పెండ్లాడుటవలన మాఫెలిస్తీయ వంశజులందరును మాపైకోరకోరలాడుచుండిరి. అగ్నికితోడు వాయువన్నట్లు నాప్రాణనాథుఁడును పందెము వేసె. ఇఁక వారిద్వేషాగ్ని యెట్లు చల్లారును! ప్రాణనాథుఁడా శూరుఁడు. వారలను లక్ష్యపెట్టఁడు. నాకు కథను చెప్పఁడు. చూడఁజూడ నీయుదంతయును వినాశనముపకే వచ్చినది... నాభర్త తన కథాంతమును నాకు చెప్పినచో వారలకు వినిపింతును. తన పందెపు బూటకముల నాపైకోపగించక మానఁడు. ఏమి కాఁగలదో!

గీ. నేను నావారి మేలును ♦ కనుదునేని
భర్తకు కీడొనర్తు నౌదును ♦ భర్తమేలుఁ
దలఁతునా, వారి నెయ్యంబు ♦ తగదు ముందు
గొయ్యి వెన్కను జూడగా ♦ నుయ్యియయ్యొ 81

[సరోజ విచారముతో కూర్చుండును సంసోను ప్రవేశం)

సంసో:—[తనలో] సరోజ నేను వచ్చునప్పటికి యెదురుగ వచ్చి సమాహ్లాదగా కౌఁగిలిం గొనిపోయెడిది, నేడేలనో విచారముగ నున్నది. (సమీపించి] ప్రేయసీ! నీవేల యిట్లుంటివి,

గీ. ముద్దులొలికెడి యొయ్యారి ◆ మోవినుండి
తేనెసోనల నింపెడి ◆ తియ్యనైన
పలుకు లాడవదేలనే ◆ పద్మగంధి
ఎంత మానక మతిమేల ◆ వంతగుంద 33

సరో:—ఏమియును లేదు పరధ్యానమున నుంటిని క్షమింపుడు. (సంసోను కూర్చుండును) నాథా! నిజముగ మీకు నాపై ప్రేమ లేదుకదా!

సంసో:—[నవ్వుచు] ప్రేయసీ! లేదని నీవెట్లు చెప్పఁగలవు?

సరో:—ఎటులా? విందుసమయమున మీరు ఫిలిష్తీయులకై కథ వేసితిరికదా! దానిలోని మర్మమిట్టిదని ఆత్మీయురాలనగు నాకు చెప్పఁగూడదా?

సంసో:—చెప్పుటకేమిగాని, ఈకథలోని మర్మము నా తలిదండ్రులకైనను చెప్పక దాచితిని నీకెట్లు చెప్పఁగలను?

సరో:—కథ వేసిన దాది దానిని తెలిసికొనవలెనని నా మనసు ముచ్చిళ్లూరుచున్నది. అద్దములోని నీడవలె నా హృదయమున ప్రతిబింబించు మీరే నన్ను వేరు చేయుచుంటిరి అనురాగనియమము మెఱిఁగి హృదయములు కలుపుకొనవలదా?

సంసో:—ఆత్మేశ్వరీ! దాచుటకేమిగాని రేపైనా నిది తెలియునుగదా! చెప్పెదను వినుము మన వివాహమునకై తిమ్నాతుకు వచ్చు సమయమున మార్గమధ్యమునందొక సింహపుగొదమ నాపై గర్జించి దుమికినది దైవావేశముచే విరాయుధుడనగు నేను దానిని చీల్చివైచితిని. మరల నేను తిరిగి వచ్చుచుండ, ఆసింహకళేబరమునందే తేనె పుట్టయు చూచితిని. అందలి తేనె రుచి యసామాన్యము. నేనడిగిన కథలోని బలముగలది ఆసింహము. తీపైనది అందలి తేనె.

సరో:—అదియా మీకథ. మీకథ చాలకే సొగసు. (లేచిపోవును)

రెండవ రంగం

[సరోజా సంతోషులు, సర్దారులు ఆసీనులై యుందురు.]

సంతో:—సర్దారులారా! నేను వేసిన కథకు గడువు నేడేకదా!

1 సర్దా:—ఔను. నేడే.

సంతో:—ముప్పది నారబట్టలను ముప్పది దుస్తులను సిద్ధముచేసి తెచ్చితిరా?

2 సర్దా:—ఓహో! ముందునీ దుస్తుల సంగతి చెప్పుము.

సంతో:—అటులైన కథ విప్పుడు?

1 సర్దా:—

తే. గీ. మనలభక్షించు వానిలో ♦ వనములందు
బలిబలమైనది మృగములు ♦ బలిభుపుకాదె!
తియ్యదనమునఁ గొనలేని ♦ తిండియున్న
అందు దొరకిన తేనెగా ♦ ఆర్యవర్య! 83

సంతో:—[లేచి కోపముతో] మన బంగారము మంచిదైన కంసాలి పను పనియేమి?

తే. గీ. పలవు తలకెక్కి మతిలేక ♦ వెలదికేను
దాసుఁడను నైతి కార్యంబు ♦ దప్పెనిపుడు;
ఆఁడుదానిని నమ్మినౌ ♦ వాఁడు బాగు
పడును; దుర్గతి గల్గుట ♦ బలిమెనాకు 84

శిలిస్త్రీయులారా! పందెమోడితిని. మీకియ్యవలసిన దుస్తులను నేడే తెచ్చి యిచ్చెదను. ఇఁక మీరు చనుఁడు.

(సర్దారుల నిష్క్రమణము. సంతోషు సరోజ నుద్దేశించి బిగ్గరగా)

సమతీ! వెఱ్ఱివలపునకు లోనై నీకు బానిసనైతిని. ఆత్మీయురాలవని లాలించి నాచే కథను చెప్పించుకొని, నీవారలకు చెప్పినా పందెము నోడించితివిగా! ఛీ! మాయావినీ! పాపాత్మురాలా! మాట

లలో తేనెను చిలికి మనసున విషము పెట్టుకొందురుగదాయా విడలు! మీాఫిలి స్త్రీయుల పాపపు స్వభావము బయటబడిన్నది.
సరో:—నాథా! క్షమింపుము. ఫిలి స్త్రీయు సర్దారులు మనల సంహారింతు మని బెదరించుటచే వారలకు చెప్పితిని

15 కీర్తన: చాయ : వెలిగింపుమునాలో జ్యోతి.

క్షమియింపవా – నాథానన్నిక ।క్షమి॥
అపరాధిని - నాథానే - న పరాధిని ।
నప మెంచకయ్య • పాాణేశ ।క్షమి।

సంతో:—ఛీ పాపాత్మురాలా! నీముఖము చూడరాదు,

సరోజ : పైకీర్తనలోని రెండవభాగం,

తెలియక చేసిన – నాయపరాధము ।
తలయక నాపై - నలుకయు దేల ।
నీవెనర్వమని – నమ్మితి నాథా ।క్షమి।

సంతో:—ఓసి టక్కులాడీ - నీటక్కరి తనము నా ముందా? ఇక నీ పొత్తుకూడదు (సరోజను తన్ని సంతోను వెళ్ళును]
సరో:— హా! నాథా!... ...నాథా।

16 కీర్తన రాగం. భీంప్లాస్ తా: ఆది.

పోయెనా – నానాథుండు విడి । పోయెనా!
1. కామితార్థములు – తీరక మును పే !
కాసంతైనను – దయజూడ కవిడి ।పోయెనా।
2. నేరక జేసిన - నాయపరాధము ।
తీరనివైరము – నకు మూలంబయు ।పోయెనా।

(సరోజ నిష్క్రమణము. సంతోను దుస్తుల మూటకొప్పి ప్రవేశం)

సంసో:—(స్వగతము) "కర్రకాటుకు చెప్పుదెబ్బ" యన్నట్లు పాపాత్ములైన ఫిలిస్తీయులు మోసగించి నాపొడుపును గెల్చినందుకు సమీపమునందుగల అష్కెలోను పట్టణంబోయి, అచ్చటి ముప్పది మంది ఫిలిస్తీయ యువకులనే చంపి వారి దుస్తులను నాగబట్టలను సంపాదించితిని వీటిని. కథ విప్పిన వారికిచ్చి వారి పొత్తును వదలి యింటికి పోయెదను (తెరపడును)

మూడవ రంగము.

(సంసోను శయనా మందిరము. పరుండి లేచి)

సంసో:—కటకటా! కట్టుకథ యెంత కష్టమును తెచ్చినది. సరోజ నిజముగ కపటియా? కాదు కాదు... చివర సమయమున కూడ క్షమింపవలెనని ఫిలిస్తీయుల దౌర్జన్యమువలన నానట్లు చేసితినని, నిర్దోషినని నాపాదములను వదలక ప్రాధేయపడినది. సరోజా! కఠినుడనని నన్ను నిందించుచుంటివా? వివాహసమయమున సత్యదూత చేసిన హితోపదేశము నెట్లు విస్మరించితినోగదా! విద్వేషము లెంత వినాశనమునకుం దెచ్చినవి! ప్రేయసీ! క్షమించుము ఇదే నీసన్నిధానమునకు వచ్చుచుంటిని [లేచి నడచుచు] కంటిలోని పాపవలె బొందిలోని ప్రాణమువలె అరమరికలు లేక మెలంగితిమి, నా యర్ధాంగి యిపుడేమి చేయుచున్నది. యోకదా!

[తెరలోనికి పోవును. ఒక ప్రక్కనుండి తిమ్మానాయుడును రెండవ ప్రక్కనుండి సంసోనును ప్రవేశింతురు]

సంసో:—(స్వగతము) అల్లదియే నా యత్తవారి యిల్లు. ఆ నిలబడినది యేనా మామగారవనొప్పు సరోజలోని గదిలో నుండవచ్చును.
[ఆతురతతో తిమ్మానాయుని వైపు వెళ్ళుచుండును]

తిమ్మా:—ఆగుమాగుము. లోపలికేగ వలదు.

సంసా:—ఏమీ! నాభార్య యొద్దకు వెళ్ళఁగనా?

తిమ్మా:—ఆనాఁడు మీరెంత బ్రతిమాలినను, అంగీకరింపక విసర్జించి విరక్తితో నేఁగితివి కదా!

సంసా:—ఏగిన నేమి? నేఁడు వచ్చితిని కదా!

తిమ్మా:—చాలాకాలము గటువలన, నీవు కోపించి వెళ్ళుటవలన, నీజాడ తెలియక పోవుటవలన; నీభార్యను నీ చెలికానికిచ్చి పెండ్లిచేసితిని.

సంసా:—ఛీ! మూర్ఖ.

తిమ్మా.—ఆగ్రహింపకుము. క్షమించుము. నీవు తిరిగివచ్చెదవని అనుకొనక పోతిని. సరోజకన్న సౌందర్యవతియగు నా రెండవ కుమార్తె కలదుగదా! ఆమెను పరిగ్రహించి నాఅపరాధమును క్షమించుము.

సంసా:—ఛీ! నిన్నేమి చేయవలయును. మానాభిమానములు లేవు. నీవంటి కూళను నమ్మి మరొక పెండ్లా? చాలుచాలు నిమోక్షప్త బాంధవ్యము. (కోపముతో వెళ్లును)

తిమ్మా:—(తనలో) ఎంగిలిదైన యీశ్రీమేలీయువకు నాకుమార్తె నిచ్చినను, నన్ను నిందించుకొనవలెను గాని, అతనివలన నేమి ప్రయోజనము పోనీ, ఆగ్రహించి విరక్తుండై వెళ్ళి తిరిగి రానేల? వచ్చినవాఁడు ఉద్రేకపూరితుఁడై నేనెంత సమాధానపఱిచినను ఒడంబడక పోనేల?...కటకటా!

చ. కరుణఁదొరంగి చేఁడియను • గైకొన క్లేశమునే నొసంగునన్నవాఁ
డరయఁగ సాహసుండగును బ • లాత్కృతుఁడు నెంతటివైనఁ జాలునే
మరలుపఁ జాలనీ నుగునొ • మత్సరముం బహింపుంచెన యోగ్యుఁడౌ
కరుగదు వాని మానసము • కష్టము లెయ్యవి కల్గ నున్నవో. 85

[యవనిక వ్రాలును]

—♦—

శ్రీ జగద్రక్షకాయనమః

శూర సంసోను

చతుర్థాంకము.

★

మొదటిరంగం

[ఏతాము బండసందులో నివసించు సంసోను
అచ్చటకు చేరిన యూదులు సంసోను తెరలో నుండును]

1 యూదుడు:—అదిగో! అగపించుచున్నదే ఏతాముకొండ. సంసోను ఆ కొండలోయలోనే నివాసము కల్పించుకొని యున్నాడు కదా! అతని జాడ నెఱిఁగి మన మూడువేల యూదుల ప్రాతినిధ్యమున అతనితో సంభాషించి వివరములను మన వారికి తెలియఁజేయుదము (యూదులిద్దరు రెండడుగులు నడచి]

2 యూదు:—ఈబండ సందులోనే సంసోను నివసించును.

1 యూదుడు:—బిగ్గరగా పిలచినచో మనకతఁడు మారుపలుకును.

2 యూదుడు:... సంసోనూ! సంసోనూ! [బిగ్గరగా పిలుచును)

సంసో:—[తెరలోనుండి] ఎవరువారు?

1 యూదు:—మేము యూదులము. నీతో మాటలాడ తలసియున్నది దిగి మాయొద్దకు రమ్ము.

సంసో:—(ప్రవేశించిన వెంటనే తెరలో కోలాహలము)
స్నేహితులారా! ఆకస్మికముగ జనసమూహము ఇచ్చటకు చేరుటకు కారణమేమి? వారెవ్వరు? యూదులా? ఫిలిస్తీయులా?

2 యూదు:—అందరునుకలరు. నీవల్ల యూదులకెంత నష్టము ఘటించినదో చూడుము.

సంసో:—నావలన మీకేమి కష్టము?

1 యూదు:—కష్టముకాదా? నీవు మూడు వందల నక్కలను పట్టి రెండేసి నక్కల తోకలకు దివిటీల నంటగట్టి, ఫిలిస్తీయుల ద్రాక్షతోటలను ఒలీవాతోటలను నాశనముగ నేలపాలు చేయుటయేగాక. మీదకు వచ్చిన వారి నందరి పట్టిచంపి మా దేశము వచ్చి నివాస మిచ్చుట యోగ్యమా [illegible].

సంసో:—ఔను. వారు నాకు చేసిన అపకారమునకు తగిన ప్రతీకారము నేను చేసితిని.

1 యూదు:—ఫిలిస్తీయులు మనలను ఏలుచున్నారని నీకు తెలియదా?

సంసో:—తెలియుకేమి వారు మదోన్మత్తులు. వారికి తగిన ప్రాయశ్చిత్తమునే చేసితిని.

2. యూదు:—నీకు మేము రక్షణ యిచ్చితిమని, వారు మాపై దండెత్తి వచ్చిరి.

1 యూదు:—వారు మనకు ప్రభువులగుటచే మనము వారికి లోబడవలెను. మరియు వారలు బలవంతులు. వారిని ప్రతిఘటించి మమ్ములను నీకొఱకై పృథివి నాశనమునకు తెప్పించుదువా?

సంసో:—ప్రజా సౌఖ్య మెఱుంగని ప్రభువులు ప్రభువులు కారు. అట్టి వారిని ప్రతిఘటించిన నేమి?

1 యూదు:—మేము నిన్ను పట్టి కట్టి వారికి అప్పగించవలెను. లేనిచో నీనిమిత్తమై వారు మమ్ము నాశనము నొనర్చెదరు. ఏమందువు?

సంసో:---స్నేహితులారా! నా నిమిత్తమై మీ యూదుల కందఱకును ఇక్కట్లు రావలెనా? నన్ను బంధించి ఫిలిష్తీయుల కొప్పగింపుడు. కాని మీరు నన్ను చంపనని, వారి కప్పగించుట వరకే మీ బాధ్యతయని నాతో ప్రమాణము చేయుడు. కాదేని మీకు నేను లొంగను.

2 యూదు:--- మేము నిన్ను ఫిలిష్తీయుల కిచ్చెదమని ఒడంబడిక చేసుకొని వచ్చితిమి. నీవు మాకు చిక్కినచో నిన్ను చంపవలసిన పని మాకేమి? నిన్ను మేము ఫిలిష్తీయులకు పట్టియిత్తుమే కాని చంపమని యెహోవా దేవుని యెదుట ప్రమాణము చేయుచున్నాము.

సంసో:---అటులైన బంధింపుడు. (సంసోను తన రెండుచేతులను వారి కందించును. వారు త్రాళ్ళతో బంధించి తెరలోనికి తీసుకొని పోయి వెంటనే రంగస్థల ప్రక్కగా ప్రవేశింతురు. మరొకవైపు నుండి ఫిలిష్తీయ సర్దారులు ప్రవేశింతురు.)

1 యూదు:—ఓ ఫిలిష్తీయులారా! ఇదిగో సంసోను. బంధించి తెచ్చితిమి. ఇతనిని మీ రేమి చేసుకొనిన మాకేమి? మా బాధ్యత తీరినది. సెలవు. మేము పోయెదము (యూదులు నిష్క్రమింతురు)

1 సర్దా:--(రెండవవానితో) అదిగో! మనవారు మన కొఱకై యెదురు చూచుచున్నారు. ఈ సిగ్గుమాలిన సంసోనును వారి యొద్దకు తీసుకొని పోదము.

2 సర్దా:--ఓరీ సంసోనూ! మొనగానివలె బిఱ్ఱబిగిసెద వేమిరా?

తే. గీ. పొగరు తలకెక్కి కండలు పొంగు గప్పి
యెవ్వరిని లెక్కసేయక • నెగిరి పడితి
వింత దక్కను మువుడు నీ • కేది దిక్కు?
పట్టుబడితివి నీవెట్లు • బ్రతుకగలవు? 36

1 సర్దా:—ఓరీ! పాపాత్మ! నీపాప మిూరాశికి పండినది

తే. గీ. పలికలమైన నాను ధిక్క- ♦ రించి నీవు
మిూ దెరుంగక సెంట మూ ♦ మిట్టిపడితి
వేమిచేసెదు పలోన నిరుకునిసిన
పక్షివైతివి నీవెట్లు ♦ బతుకగలవు? 37

2 సర్దా:—ఓరీ! వెంగలిమానిసీ! ఎన్నివంటలనను నీవెట్టు బెట్టుకొంటివి. చేతికిఁ జిక్కిన షిలి స్త్రీయుల నేడయిరు చంపితివి. నడవ వేమి? ఊ... నడువు

సంహా:—ఎందుకీ కాఱులు పల్కుట. గూతోటలను తగులఁ బెట్టి నప్పుడను, పందలకొలఁది మిూవారలను చంపినప్పుడును, మిూ ప్రతాప మెందుఁబోయినది? నేఁటికి పంగులై యూనులను చంప సాహసించితిరి. సిగ్గులేక మాటలను మిగులుదురు.

1 సర్దా:—ఈబానిస కళ్ళ- మెట్లు త్రొక్కుచున్నదో చూడుము!

2 సర్దా:—క్రిందపడియు మిటకరించుచున్నాడు. ఛీ! ఈపోకరు బోతు వెధవ నేమనవలెను? (సంహారను మెడను నెట్టును. సంహారను కోపముతో వారిని నెరయొక తన్నుతన్ని చేతికాళ్లను త్రెంపును. క్రిందపడిన సర్దారులు పారిపోవుదురు. తెరలో హాలాహాల ధ్వని. అక్కడనే పారికిన గాసిద దండమొకను చేతపట్టుకొని]

సంహారను:—ఓరీ పిఱికి పందలారా! పోకుడు పోకుడు.

చ. నిలునిలుడుండుఁ బోకుడు ♦ నిరికిఁ గూలికిన నీటుదాంగినట్
దొలఁగక వెంటనంటి మిము ♦ దోర్బలశక్తి నంహరింతు, మిూ
బలము చలంబు నేలగలి ♦ గలిసియుండిన వాఁడనేను, మిూ
చెలువలు నెత్తిమోదికొ ♦ నఁ జేసెదఁ జూడుడ మిూకవంబులన్ 38
(తెరలోనికి పరుగెత్తి మగల ఆయానముతో ప్రవేశించి చతికిలబడి)

ప్రభూ! నీయాత్మ నాపై ప్రవేశించుటవలన అల్పుండనగు నేను ఫిలిస్తీయులను వేవులు వేవులుగా వేయుమందిని గాడిద యెముకతో సంహరించితిని. అబ్బబ్బా; ఆయాసమునకుతోడు దాహబాధకూడ మితిమీరి సత్తువపోయి నిస్త్రాణ వచ్చినది యిక్కడెక్కడను నీరు దొరుకుట దుర్లభము, దేవా!... ... ...

చం. బడలికకగ్గ దప్పికయు ♦ పైకొన, నాలుకయెండె ప్రాణముల్
విడలెడు చందమయ్యె, నను ♦ వేమరు వేడెద నార్తింజెంది నా.
యెడఁదఁబెంచు నీ సింహముల ♦ వెచ్చట దోపగరావు దేవ! నా
యొడయుఁడ ప్రీతిగా నెవ్వు ♦ డోయ్యఁగ గావగరావె యోప్రభో ౩౭

దేవా! సింహపరాక్రమమిచ్చి నాచే యిందర ఫిలిస్తీయులను సంహారింపఁజేసి చివరకీ దాహబాధచేత మడియఁజేయఁ జూచితివా? (నిట్టూర్చి, కన్నులుమూసి కొంతసేపటికి కన్నులు తెరచి ఆశ్చర్యముతో ప్రక్కతెర (Side curtain) వైపు చూచుచు) ఆహా! ఏమి! నీదయావిశేషము భూమిని బ్రద్దలు చేసి నాదాహబాధకై నీటిని పైకితెచ్చితివా? (లోనికిపోయి నీరుత్రాగినట్లుగా నటించుచు మరలప్రవేశించి] ఎంత తియ్యని నీరు! శ్రమవాపి నిండుసత్తువ నిచ్చినది దయామయా? సర్వేశ్వరా! నీవు తలంచుకొనిన నేమి చేయలేవు? నీకెంతయుఁ గృతజ్ఞుఁడను. ఎట్లును ఫిలిస్తీయులు నా వెంటాడెదరు ఈ సమీపమందలి గాజాపట్టణ వేశ్యవాటికలో రహస్యముగ యీరాత్రి గడిపి తెల్లవారక పూర్వమే మఱియొకచోటికి బోయెద. [యవనిక వ్రాలును]

రెండవరంగము

(గాజా పట్టణపు వేశ్య తన గృహమునం దొంటరిగ నుండును)

17 కీర్తన - ఛాయ - మాధవ దర్బార

కాలము గడియదు ఏలాగోయి ॥కాలము॥
వన్నెకానిని - ప్రాణసమానుని
కనఁగను - నాకరువుదీరఁగ ॥కాలము॥

1. నన్నెడఁబాయక - మన్ననఁజూపు
నామనోహరు - నే కలయుదునా ॥కాలము॥

(సంతోషు ప్రవేశించి తనలో) ఇది వేశ్యయిల్లు ఈమె విటునికొఱకై నిరీక్షించుచున్నది. వెతకఁబోయిన తీగె కాలికిఁ దగిలినట్లు నాయవసరము మంచి పాళానపడ్డది. ఈమెను సమీపించి చలోక్తిగా ముచ్చటించి యీరాత్రి యిందు గడిపెదగాక [వేశ్యను సమీపించి) భోగవతీ!

వేశ్య :— ఎవరది? (లేచి సమీపించును)

సంతో :— నేనిపరదేశీయుఁడను. పేరు సంతోషు. ఈరాత్రి యిందు గడపవచ్చితిని మరియు నీ రాగము వినుటతోడనే నా యనురాగము నీపైకిఁ బోయినది.

వేశ్య :— నిజమే. పురుషు లెంతకైనను జాణలు.

సంతో :—

చం. కలికిమిటారి! మేలయిన ♦ కాయజు చేతికటారి! సొంపునన్
చెలువలమేలుబంతి రతి♦చేతఁజెలంగెడు పూలబంతి, చం
చలనిభగాత్రి తా వికచ ♦ సారసపత్రవిశాల నేత్రి, నీ
చెలువముఁగాంచి నెవ్వగల ♦ జాడల నందితి మోహనాకృతీ 40

వేశ్య:— ప్రియా! నీపలుకులు, నీయాకారము ఒకదాని నొకటి మించినవి.

చం. పురుషులు లేరె యీభువిని ♦ పూర్వవిలాస విశేషసంపదం
దరమరుదారు నాకృతిని ♦ సమగ్రతరాద్భుత శౌర్యమత్కృతిన్
అరయఁగ నిన్నుఁబోలువఁగ ♦ లట్టి విటాగ్రణిఁ నెందుఁజూడనో
పురుషవరేణ్య! నిక్కముగ ♦ బుద్ధిజనించెను నీదుపొందుకున్. 41

సంసో:—విటకత్తెవుకదా! విటునిమెచ్చికచేయు ఉపాయము యెరుఁగ కుందువా?

వేశ్య:—ఏమీ! వేశ్యలలో ధనాపేక్షయున్న హృదయము లేదనియా? అనుకూలపతికి అనురక్తునితో సంయోగము ఆనందము నీయదా?

తే. గీ. నిష్కపట వృత్తిఁ దెల్పెద ♦ నీటుకాఁడ
ధనమునకెగాదు నీదుసుం ♦ దరవయోవి
శేషమును జూచి నీకునేఁ ♦ జిక్కియుంటి
చులకగాఁ జూడఁదగదయ్య ♦ సుందరాంగ 42

సంసో:—మఱి నాహృదయము నీహృదయము వంటిదికాదా?

18 డైలాగ్ కీర్తన. చాయ : ధీరెధీరె

వేశ్య:— జాలమేల తాళఁ - జాలగానలోల
మేలు పడినన్నేలు కోర - మారసుకుమార ||జా||

సంసో:—ఔను చాన నీసమాన - నేను గాన .
మేను మేను కదియనింపౌ - నౌను రాగదవె ||జా||

ఇద్దరు:— హాయి హాయిహాయి - హాయిగలిగె
హాయిగల్గె హాయిగల్గె - హాయిగల్గెనుగా ||జా||

[కొట్టాపట్టీలలో యిద్దరు నిష్క్రమింతురు. సర్దారుల ప్రవేశం]

1 సర్దా:—సంసోను యీపట్టణములోనే ప్రవేశించెను. ఈరాత్రి అతనిని కనుగొనుటకష్టము యీపట్టణ ద్వారమువద్ద మనసైని

కులతో పొంచియుండి, తెల్లవారిన పిదప అతనిని వెతకి పట్టి చంపుదము.

2 సర్దా:—ఔను. పట్టణములోనున్న వారిని చీకటిలో వెదకుట కష్టము. లోనికి పోయినవాడు బయటకు తప్పించుకొని రాకుండ, పట్టణపుగవని యొద్ద కావుందము.

1 సర్దా:—మన వారికిట్లే హెచ్చరించుదము రమ్ము [నిష్క్రమింతురు రెండవ పరిక్కగా సంసోను ప్రవేశించి]

సంసో:—(తనలో) అర్ధరాత్రి దాటవచ్చినది ఫిలిస్తీయుల కోలాహల ధ్వని విన వచ్చుచున్నది ఇందున్న ప్రమాదము కలుగక గాదు. [రెండడుగులువేసి] అదిగో! పట్టణసింహద్వారము. (పరిక్క తెరవైపు చెవినొగ్గి) ఫిలిస్తీయులింద్రేయున్నారు. ఈద్వారబంధము నూడబెరికి పోయెద [సంసోను ఒక పరిక్కగా పరుగెత్తును. సర్దారులు రెండవ పరిక్కగా పరుగున వత్తురు]

1 సర్దా:—తలుపు దర్వాజా అడ్డుకఱ్ఱలతో నూడబెరికి భుజమున బెట్టుకొని పారిపోవుచున్నాడు

2 సర్దా:—ఈచీకటిలో వాని కెదురుపోయిన యెవరినైన చంపును.

1 సర్దా:—నిజమే వానికెదురుబడి మనమతనిని చంపలేకున్నాము. వానిలో మనకు తెలియని దైవావేశమున్నది

2 సర్దా:—ఔను. అతనికి కే బలమెచ్చటనున్నదో మనము తెలిసికొన వలెను. కాని మనకెట్లు సాధ్యము?

1 సర్దా:—ఆలోచింపుదము. నాడెందుకు పోవునో మనకు తెలియ వలెను గదా! పోదము రమ్ము. (తెరపడును)

—◆—

మూడవరంగము.

(సంసోను ప్రవేశము)

సంసో:—కటకటా! ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతినై యిరువది సంవత్సరములు గడపితిని. ఫిలిష్తీయులకును నాకును తీరని వైరము సంప్రాప్తించినది. చాటుమాటున మెలఁగవలసినదే కాని బహిరంగముగ తిరుగుటకు వీలుకాదు. ఇచ్చటకు సమీపమున దెలీలాయను నొక యువతికలదంట. ఆమెయొక సౌందర్యవతియూ అంత గడుసరియని వింటిని. ఆమెనెట్లైన వశముఁజేసికొని జీవయాత్రను గడిపెద. అగన్పించునదియే ఆమెయిల్లు (రెండడుగులు వేసి తెరవైపులోనికి చూచుచు) అదిగో! ఆమెయే వచ్చుచున్నది. ఆహా! ఏమి! ఆమె సోయగము (దెలీలా ప్రవేశించును. సంసోను ఆమెను సమీపించి) భాగ్యవతీ! మాది దూర దేశము. ఇందెవ్వరిసినే నెఱుఁగను. ఈనాడిచ్చట విశ్రమించుటకు వీలగునా?

దెలీ:—ఇందెవరిని యెఱుఁగక నన్నే తెలిసికొంటివి కాఁబోలు. చల్లకు వచ్చి ముంత దాచనేల?

సంసో:—నీవు సరసురాలవని తెలిసియే నీయాశ్రయమునకు వచ్చితిని

దెలీ:—అండకు వచ్చిన వారిని విడనాడుదురా?

సంసో:—"స్త్రీ చిత్తము పురుష భాగ్యమను సామెతకలదుగదా!

దెలీ:—ఎంతగడుసరివి... రమ్ము... ఇటుకూర్చుండుము నీవు సరసజ్ఞుఁడవు ఈ అద్దమును చూపుము పాపటను దిద్దుకొనెదను. (సంసోను ఆమెవైపు అద్దమును చూపును. ఆమె పాపటను సవరించుకొనుచు సగర్వముగా)

19 కీర్తన: చాయ - హేమనిమబతా.

నావిలాసము - నాయొయ్యారము !
ఈజగాన నను మినహా ♦ యేరికయున !
కలవెకలవె యెందైన - కండ్లనాంపేనా !
ఆహా! నాసలు సొబగేనా ||నావిలాస||
ఆహా! ఏమి నాసుందరాకారము !

గీ. మోము కాంతులు సోముని ♦ గోముఁదెగడు
కల్వరేకులెనాసోగ కనులతీరు
నాజగన్మోహనైక సౌందర్యమునకు
భ్రమసివశ్యముఁగాకుండు ♦ వాఁడెవండు? 43

సంహా:—మఱెవఁడు గలఁడు?

ఉ. నీదు ముఖేందుకాంతియును, ♦ నీదుకపోలవిలాసముల్,
నీదు వెడందచూపులును, ♦ నీకుచకుంభము లందచందముల్
నీదు మృదూక్తి వైఖరియు, ♦ నీటగు నంచలనెన్ను నెన్నడల్,
నాదు మనోధనంబులల ♦ నా! హరియించె నికేమి దెల్పుదున్ 44

దేవి:—సంగీతమునకు తోడు కవిత్వము నల్లుచుంటివే! స్మృతినిమించి
రాగానఁ బడ్డది.

ఉ. కన్నుల చందమున్నగు మొ ♦ గంబు విధంబును, మోవితీవియున్
చన్నుల బింకమున్ కనుప ♦ సందకు కంధరమున్, దళంబులౌ
పెన్నులులందు నందమును, చిత్తర! నీదు సహాయులవంగనే
కన్నియ లీడుగారు, నను ♦ గ్రన్నన చేకొనవే, తలోదరీ! 45

ఉ. కాయము డస్సె, నాహృదయ కైరవ మాతపియుఁ జోడ్చె, నా
హా! యిఁక నేమనందు ♦ హృద్వ్యాకులాన సహింపఁజాల, న
య్యో! యితరామధాపటుల ♦ యుక్తములోవపు బాధమాన్పగా
నీయధరామృతౌషధము ♦ నెయ్యముమీరఁ నను గ్రహింపవే. 46

దేవి:—నీవిజ్ఞానమునకు, చాతుర్యమునకును నాహృదయము దోయి లించుచున్నది. అనురాగరంజితమైన మనోరత్నమును యింతలింతలుగఁజేసి హార మొనరించి నీకు వేసుకొనియెద. నామోహనాకారా!

ఉ. సారస పత్రనేత్రములు ♦ చారు విలోచనముల్ ప్రపూర్ణిమాం
భోరుహవైరిఁ బోలఁదగు నీ నగు మోము, ప్రవాళపాళికిన్
మారుఘటింపఁ జాలు రుచి ♦ తోడగు మోవియుఁ జూడ నెట్టి శా
తోదరులైన మెచ్చితల ♦ లూచిత మిందరిఁ జేరకుందురే? 47

సంసా:—మనోహారిణీ! సంతసించితిని. నాసర్వస్వమును నీకేసమర్పించుకొనియెద.

20 డైలాగ్ కీర్తన: చాయ: జాగేల వెర పేల.

దేవి:— రారాదా - భయమేల।
అందము హాయిచెలంగగను - కడుహాయి చెలంగగను।
నిజమే కాదా - తియ్యనివలపు - సౌఖ్యసుధామయమోయి।

సంసా:— రాగము, మోహము - పొంగిపోగా - తేలిపోదామా
ప్రేమడోలిక నెక్కి మనము - ఊగిపోదామా।

ఇద్దరు:— హాయిగ - హాయిగ। అందము హాయిచెలంగగను।కడు।

(తెర పడును)

నాలుగవ రంగము.

(గలిలా ఆసీనయైయుండును. సర్దారుల ప్రవేశము)

దేవి:—[లేచి] ఓహో! ఫిలిస్త్రీయ సర్దారులా! పొద్దుపోయివచ్చితి రేమి?

1 సర్దా:—కార్యార్థులమై వచ్చితిమి. అవసి నీవే సాధించగలవు.

డెలీ:—నావలన నేమి కాఁగలదు? కాఁగల్గినచో మీకు జవదాటుదునా?

2 సర్దా:—ఇశ్రాయేలీయుల న్యాయాధిపతియైన సంసోను నీకు విటకాఁడై నీయింట నున్నాడని విని వచ్చితిమి. అతఁడు ఫిలిస్తీయులకు చాల అపకారము చేసెను. వానిలో మనకు తెలిసినది దైవావేశ పూర్వకమైన మహాబలము కలదు. ఎంత ఎదిరించినను అతఁడు తప్పించుకొని పోఁగలఁడు. అతని బలమెందుఁగలదో, ఆబలము పోయి యెట్లు వశముకాఁగలఁడో, నీవు అతనిని లాలనచేసి తెలిసికొని మాకు చెప్పవలెను.

1 సర్దా:—అట్లు చెప్పినచో మాలో ప్రతివారము వేయిన్నూరు రూపాయిలు చొప్పున నీకిచ్చెదము.

డెలీ:—అయ్యో! అనురాగముతో కూడిన నాజీవితమును మీరు చెరుపఁ నెంచితిరా? అతఁడు చాల అసాధ్యుఁడు. తన రహస్యమును నాకు తెలియఁజెప్పఁడు. అదియును గాక;

గీ. కటకటా! విశ్వసించిన ♦ విటుని మిగుల
కపటమున ధనమునాశించి ♦ కరుణఁబొరఁగి
చెరుపఁనెంచుట కంటెను ♦ చెడ్డనేత
కలదె? యెంతైన పాపము ♦ కాదె కలఁప   46

2 సర్దా:—ఏమేమీ! నీవు వెలయాలివని మేమెరుగమా? ఎదురాడినచో నీకు వచ్చు డబ్బును పోగొట్టుకొనుటయేగాక నీప్రాణములుం కూడ పోవును.

1 సర్దా:—ఇంతయేల? ఈ కార్యమును నీవు సాధించక పోయినచో ముందు నీచావు తప్పదు. గ్రహించుము.

డెలీ:—ఆగ్రహింపకుడు నాకు గడువిండు. నాశక్తికొలఁది ప్రయత్నించెదను, అతఁడు వచ్చువేళ అయినది. అతఁడు మనలను

చూచినచో మన ప్రయత్నమెట్లున్నను ప్రమాదము కలు
గును కాన పోయిరండు (పర్దారుల నిష్క్రమణము)

డెలీ:—[తనలో] చాలచిక్కే వచ్చినది. సంసోను తన రహస్యమును చెప్పక పోయినచో, నాకే ముప్పురాగలదు. కానీ, అతడు తన రహస్యమును చెప్పిన అతనికేమి ముప్పురాగలదో కదా! (ఆలోచించి) అయిన అతనివల్ల నాకగు ఉపయోగమేమి? అతని నాశించిన, ధనము మా ప్రాణమును కాగొట్టుకొనుటయే కదా! ఎట్టులైన యాతనిని లాలించి తెలిసికొనుటయే నాకర్తవ్యము, అదియునుగాక,

చ. ధనముగడించుటే పరమ ♦ ధర్మము మానులమందు, నందునే
జననము నందితిన్, మరియు ♦ చక్కదనంబున నాట పాటలం
దున కడు పేరుగాంచితిని ♦ దోసమటంచు దలంకనేల? యీ
ధనమును స్వీకరించుటకు ♦ తప్పక నేనిదె సంగ్రహించెదన్. 49

[యవనిక వ్రాలును. చతుర్థాంకము సమాప్తము]

శ్రీ జగద్రక్షకాయనమః

శూర సంసోను.

పంచమాంకము.

మొదటిరంగము

(డెలీలా విచారముగా పరుండి యుండును సంసోను ప్రవేశం)

సంసో:—[స్వగతము] నేడేలకో డెలీలా విచారముగ నున్నది. తెలిసి

కానిదగాక! (నటియించి) దెలీ!

తే. గీ. మంచుగ్రమ్మిన మార్గంబు ♦ మాటిక్కనీదు
మోముకళలఁ దప్పినేటికే ♦ ముద్దులాడి,
తగ్గఁ బడెను నాకును తలపు ♦ తెలియఁబోకు
సీంకు నెమ్మది యొప్పదే ♦ యొమ్మెరాఁడి 50

దెలీ:—(లేచి) ప్రియా! నాహృదయమునన్ను, నాసర్వస్వమున్ను నీ కెంత స్వాధీన పరచినా, నీవు మనసు విప్పి మెలఁగుట లేదుగదా! నీపూర్వచరిత్ర ఒక్కసారైనా నాతో వినిపించనైతివి. ఇదే నావిచారమునకు కారణము.

సంసో:—ఎందుకీ నింద నాపై మోపుట? నేను నీవాఁడను కాదా? ఇశ్రాయేలీయు స్వాతంత్ర్యార్థి పతిగ ప్రసిద్ధిఁ జెందిన వాఁడనని, ఫిలిస్తీయుల విరోధినని నీకిదివరకే చెప్పియుంటినిగదా! ఇఁక నే దాచుకొనినదేమున్నది?

దెలీ:—నీసాహసవిక్రమములు చెప్పలు చెప్పఁగ విరోధులను సంహరించుటలోనె తెలియవచ్చినది. ఇన్నిటికేమికాని నాకొక సందేహముగలదు ఏమన,

తే. గీ. కనఁబడెదవీవు సామాన్య ♦ జనునిపోల్కి-
అద్భుతంబగు బలము నీ ♦ కెందుఁగలదు
కారణం బదో తెలియనే ♦ గానిసేను
కలిగినా ప్రియమొందుదు ♦ దెలుపవలయు 51

సంసో:—ఇది యేమి? నీవు కోరినది అట్లైన యేడు నిగవంజి చువ్వలను తెప్పించి నన్ను బంధింపుము. ఆపైన నాబలము తొలఁగి నేను సామాన్యుఁడనయ్యెద

దెలీ:—ఇది నమ్మదగినట్లు లేదు అయినను చువ్వలను తెప్పించి పరీక్షించి చూచెద.

సంసో:— నేనబద్ధమాడువాఁడననియా? కావలసినచో పరీక్ష చేయుము

డైలాగ్ కీర్తన మాండ్ రాగము - త్రిశాల

డెలీ:— ఆనందమిదియేగా...... ఆనంద।

సంసో:—అఖిల భోగాభాగ్యము కలదు - అనుభవించంగా।

డెలీ:--- ఆనంద మిక నాసామ్యాగా।

సంసో:--- అతివరో! నీవిక నాసామ్మెగా।

ఇద్దరు:----ఆనందమే - ఆనందమే - ఆనందమిదియేగా ।ఆనంద।

(పాడుచు లోనికి పోవుదురు మరల ఒకవైపునుండి

డెలీలా మరొకవైపునుండి 1సర్దారు వత్తురు)

1 సర్దా:----డెలీలా! కార్యమును చక్కఁ బెట్టితివా?

డెలీ:---ఏడు నిరవంజి చువ్వలతో బంధించిన, అతని బలము పోవు నంట కాన శీఘ్రముగా నిరవంజి చువ్వలను తెండు.

1 సర్దా---సరే! తత్క్షణమే పంపెదను. జాగ్రత్త పోయివచ్చెదను.

తెరవాలును)

[సంసోను ఆసీనుఁడై యుండును. డెలీలా-చువ్వలతో ప్రవేశం]

డెలీ:--సఖా! నిన్ను పరీక్షించుసమయము వచ్చినది, నిరవంజి చువ్వలతో నిన్ను బంధింపనిమ్ము?

సంసో:--ఎంతపట్టుదలగలదానవు సరే బంధించుము (డెలీలా బంధించును. సంసోను బలముపోయినట్లు నటించును)

డెలీ:--ప్రియా! ఫిలిస్తీయులు యీసమయమున వచ్చిననీవేమి చేయుదువు?

సంసో---ఏమిచేయుదును. నన్ను కాపాడుభారము నీదికాదా! (డెలీలాలోనికి పోయి తిరిగివచ్చి)

డెలీ—అయ్యో! కొంప మునిగినది. ఫిలిస్తీయు లిటువచ్చుచున్నారు. త్వరపడుము. త్వరపడుము:

సంసో—(చువ్వలను త్రెంపి, అటుయిటు చూచి) ఎంత భయపెట్టితివి నిజముగ వచ్చినట్లే చెప్పితివి.

డెలీ—నేను నిన్ను పరీక్షించెదనని చెప్పలేదా నీదుర్బుద్ధి బయటపడినది.

సంసో—పరిహాసమునకే యింతేను కోపమలేనా? ఈసారి నిజము చెప్పెదను.

డెలీ—ఈసారి మాత్రము నిజమని యెట్లను కొందును?

తే. గీ. నన్ను మొగతాళి చేసితి ♦ వెన్ను నేల?
నిక్కమగు ప్రేమ లేదు బల్లిదుకాండ
మోసపుచ్చితి వేమందు ♦ దోసమువల
తెలియలేనైతి నీవుది ♦ తెలివి లేక 52

సంసో—ప్రేయసీ! ఎందుకీ నిష్ఠురము. ఇదిగో! వినుము.

ఉ. పేనిన తాళ్లనే పనికి ♦ పెట్టని నూతనమైన వాటిచేఁ
బూనికతోడఁ గట్టినను ♦ పోవుచుదీయబలంబు యుట్లు గా.
దేని మదుక్తి నమ్మకుమ ♦ రెప్పటికిన్ని దె బల్కువాఁడని
తో నన్నృతంబులాడుదునె ♦ తోరపు ప్రేమతోలంగనె ద్చరీ! 53

డెలీ—నన్నింత అమాయకురాలనుగా జేసితివి. నిరవంజి చువ్వలంతటి వానిని యుపలీలగా విరచి, విడిపించుకొనిన నీకు యీ తాడు లోకలెక్కా? బొంకినను నమ్మదగినట్లుండవలదా? నీబలమునే నెఱుఁగనా? ఇంతయేల?

తే. గీ. ప్రేమశూన్యుఁడ! టక్కరి ♦ వేషగాఁడ
యిచ్చకములాడి వంచింప ♦ నెంచెదీవు
నన్ను నమ్మక వర్తించు ♦ నిన్నెఱుఁగనొ?
పొమ్ము నీదారి, వలదు నీ ♦ పొత్తునాకు 54

సంసో--ఎంతపట్టు పట్టుచున్నావు. నాలోని రహస్యము చెప్పుమని, నాబలము పోవుపరీక్ష నీవే చేయుచున్నావు. ఎంత అనువర్తనుండనై మెలఁగినను నీకు విశ్వాసము పుట్టలేదు.

దెలీ--విశ్వాసము పుట్టునట్లు చెప్పిన సత్యమేలందునా?

సంసో--ఎగతాళియనుకొనకము నిజము చెప్పుచున్నాను, నాతల వెంట్రుకలను యేడుజడలుగా అల్లిమేకులతో పాతిననా బలము తొలఁగిపోవును.

దెలీ--నమ్మిక చేయునదేమున్నది.

సంసో--నీకు విశ్వాసముపుట్టకపోతే నేనేమి చేయగలను, నిజము చెప్పితినిక దా! ఆయాసపెట్టకుము. నిద్రవచ్చుచున్నది పరుండవలెను.
(సంసోను దెలీలా తొడపైని పరుండి నిద్రపోవును. దెలీలా మెల్లఁగా జడలనల్లి మేకులను పాతి జడలను కట్టును.)

22 జోల పాట

1 ప్రియా! జోజోజోనా మోహనాంగ సఖ! సుమవిధగాత్ర ।జో।
నాహృదయములోని దేవుఁడవు కావె - నామోహనమూర్తివి కావె।
గానమాధురిని నిదురను పోవె - కాముకులపుల ప్రియమార శరీర ।జో।

2 నాప్రాణనాథుఁడవు కావె - నాముద్దులమూటవు నీవె।
జోలబాడెదను నిదురను పోవె-శూరపరాక్రమసింహగభీర।జో।

దెలీ--సంసోనూ! లెమ్ము లెమ్ము ఫిలిస్తీయులు వచ్చుచున్నారు.

సంసో--(ఉల్లిపడి మేకులను పీకొని తలవిదుల్చుచు లేచును)
అబ్బా! నిద్రలోన పరీక్ష పెట్టితివా?

దెలీ--మోసకాఁడా! నీటక్కరి మాటలచే నన్ను బులిపించినవే నుబ్బంటపని నిన్ను నమ్మితినా? ఛీ! సిగ్గులేక నావెంట వచ్చెద వెందులకు పొమ్ము.

కై త్ర వః

చెనటి నీవు నా - చెంతకురాకుము! ఛీఛీఛీ ॥చెనటి॥
చీటికి మాటికి - చేరకుపోపో ॥చెనటి॥

(దెలీలా చిరాకుతో లోనికి పోవును)

సంసో:-- (తనలో) స్త్రీలను నమ్మరాదు. కాని స్త్రీ పొందు విడనాడి నేరుగా నుండలేముకదా! దెలీలా చాల యుక్తిగా మెలఁగు చున్నది. పూర్వపుప్రీతి యిప్పుడు నాయందు లేదు. వారకాంత కదా! విశ్వసించి నాచావును నేనెట్లు చెప్పుకొందును, పోనీ చెప్పినను పరీక్షపెట్టకమానునా?

ఉ. అంతము నొందు నాబలము ♦ నంతయు మర్మముఁ దెల్పినందులో
నింతులనమ్మవచ్చునె? న ♦ యేతరవృత్తిని సంచరింతురా
వంతయు జంకరెట్టి పని ♦ యైనను జేయుగ సాహసింతు, అ
త్యంతము నింతికిన్వశుఁడ ♦ నైతిని, పోవునే? వచ్చుకష్టముల్ 55

చూడఁ జూడనాలో దిగులు, భయము పుట్టుచున్నది. ఏదో యాపద కలుగనున్నదని నాహృదయము చెప్పుచున్నది. దెలీలాయందలి మోహపాశములు నన్ను బంధించినవి. వాటిని త్రెంచుకొని పోలేకున్నాను. పోయినను నాకు సుఖమేది? ఫిలిస్తీయులచేత నైన మృత్యువు తప్పదు. ఇఁక నిశ్రాయేలీయులకు తీరుపరి నగుటకల్ల బ్రతికిన నేమిలాభము.

చం. అతికఠినంబులై బటువు ♦ లౌజవరాంత్రిక చాతిఘర్షణ
స్థితిదనరారె వత్రము, వ్ర ♦ సిద్ధబలాధికులైన శత్రు సం
తతిని హతంబుఁజేయుటను ♦ హస్తములందున తీటబాసె; కా
మితము ఘటిల్ల పౌరుషము ♦ మీరఁ జరించితి నీవసుంధరన్ 56

నే ననుభవించవలసిన సుఖమేదో, అనుభవించితిని. మరణమాసన్నమైన నగుగాక! దెలీలా వాంఛఁదీర్చెద.

(యవనిక పడును.)

—♦—

రెండవ రంగము.

(దెలీలా ఆసీనయైయుండును. సంసోను ప్రవేశము]

సంసో:—ప్రియసీ! ప్రియసీ! [దెలీలాను సమీపించును]

దెలీ:—[తటాలున లేచి) ఛీ! ఎంతసిగ్గులేనివాఁడవు చీదరించుకొని నను పెంపుడు కుక్కవలె వెంటాడెదమేమి?

సంసో:—మనోహారిణీ! నిజముగా దోషిని నాతప్పును క్షమింపుము.

దెలీ:—ఎంతనయగారివి? ఇప్పటికి ముమ్మారులు నీనక్కవినయముతో నన్ను మోసగించితివి.

తే. గీ. అంగిట విషంబు నాల్కపై ♦ నమృతరసము
యెట్టు లలవడఁజేసితో ♦ యెఱుఁగ రాదు
ఇంత దక్కను మోసపో ♦ యితిని, నీదు
యాటలింక సాగవేగుమో ♦ నీటుకాఁడ 57

[దెలీలా కోపముతో లోనికి పోఁబోవును. సంసోను అడ్డమువచ్చి)

సంసో:—దెలీలా! ఈసారి నన్ను నమ్ముము. ముమ్మాటికి నమ్ముము.

దెలీ:—నిన్ను నేను నమ్మను. ఎంత విదలించుకొనినను వదలక వెంట తిరుగు వెంగలివైతివి. సిగ్గులేదా?

సంసో:—ప్రియసీ! కోపము విడువవా? జాలిలేదా? నావైపు చూడుము.

చం. అలుక యిదేలనే చెలియ ♦ ఆవలి మోమిడనేల నేనఖ!
పలుక వదేలనే విరసవర్తనమేలనె మోహనాంగి! నీ

తలపు ఘటించితు నమ్మనను ♦ తామరసేక్షణ! జాగదేల
దలపుము నీదు దాసునిగ ♦ తాళగజాల నను గ్రహింపవే. 58

డెలీ:—వేయేల? నిజము చెప్పఁదలంచిన చెప్పుము లేదా నీదారిని నీవుపొమ్ము.

సంసో:—డెలీలా! రక్షించినను భక్షించినను నీవే. నాప్రాణమును నీచేతి కప్పగించుచున్నాను. ఇదిగో! వాస్తవము చెప్పుచున్నాను వినుము. సంతానములేక నాతల్లి దేవునికి వ్రతముఁజేసినది. నాజననమునకు పూర్వము దేవదూత నాతల్లితో చెప్పిన మాటలు యివి.

తే. గీ. క్షౌరకుని కత్తిచేతను ♦ శిరము గొఱుఁగ
బలము సర్వంబు పోయినే ♦ చులకనగుదు
కాన, పెన్నెఅుల్ తీయక ♦ పెనిచినాఁడ
దైవవాక్యంబు యిద్ది న - త్యంబు తరుణి 59

డెలీ:—సంతసించితిని. ఈసారి నీమాటలు విశ్వాసార్హములు.

24 డైలాగ్ సాంగ్

డెలీ:—నామోహనాంగా ♦ ముదమాయెగ - ఈనాటికి |నామో|
నీయాశలన్ నేదీర్చెదన్ - అనుతాపము యింకేలరా|

సంసో:-నాప్రియసఖియా - ముదమాయెగా - ఈనాటికి |నాప్రియ|
జాగేలనే! నీవాఁడను - నినుబానిసేనటులోర్తును|

ఇద్దరు:-ఒండొరులకున్ -ముదమాయెగ |ఈనాటికి|

(పాటపాడుచు నిష్క్రమింతురు. 1వ సర్దారు ఒకవైపున డెలీలా మఱొకవైపున ప్రవేశం]

1 సర్దా:—డెలీలా! చాలకాలము గడచినది. ఇంకను మన పనిని పూర్తిచేయవైతివి.

డెలీ:— సంసోనును లాలించుట వలన లాభము లేక పోయినది, చివరకు బెదిరించి తెలిసికొనఁ గల్గితిని.

1 సర్దా:— తెలిసికొంటివా? ఏమని?

డెలీ:— అతఁడు దేవుని వరమున పుట్టిన వాఁడఁట. అతని తలపై మంగలికత్తి పడరాదనియు, అట్లుపడిన బలము పోవుననియు, అతని జననమునకు పూర్వము దేవమాత అతని తల్లికి సాక్షాత్కరించి చెప్పెనఁట. ఇంతవరకు క్షౌరము చేయించుకొనకుండుటకు కారణ మిదియేనఁట రేపురాత్రికి సొమ్ము సిద్ధముఁ జేసి నేరువరియైన మంగలిని వెంటఁబెట్టుకొని యీయంతఃపురమున దాగియుండుడి అతనిని నిద్రపుచ్చి మంగలిచేత తల గొరిగించి మిమ్ములను పిలచెద. పిదప మీయిష్టము.

1 సర్దా:— అట్లైన మంగలితో రేపురాత్రికి వచ్చెదము. కడు జాగరూకతతో మెలఁగుము. లేనిచో మనకు ప్రమాదము.

(యవనిక వ్రాలును.)

— ♦ —

మూఁడవ రంగము.

[మంగలి ప్రవేశము)

మంగ:— (తనలో) డబ్బు సంపాదించాలంటే మామంగలి వృత్తే హాయి. కష్టం లేదు. సుఖమావుంది. పెట్టుబడి లేని వ్యాపారం. లక్షాధికారులైనా నష్టం వచ్చేటప్పటికి పొట్టవుచ్చుకొని భిక్షం యెత్తాల్సిందే. రోజంతా కూలోడిలాగ కష్టపడవలసిన పని లేదు. ఎంతలావోడికైనా, నాయెడమచేతి గుప్పిట్లోకి రావల్సిందే. నేను కుడిపినట్లల్లా వూరుకోవల్సిందే. పొద్దున్నే లేచి పదియిండ్లు తిరిగి పదితలలు గొరిగేనంటే

నావన్నై పోతుంది. టింగు రంగాయని కాలుమీద కాలేసుక్కూ కుంటే నన్ను నేదెవఁడు, ఆ! చావొచ్చింది. మంచివాణ్ణని పెద్దపెద్దోరంతా నన్నే పిలుస్తారు. సంసోను దెలీలా యింట్లో వున్నాడట. ఆయన నిద్రపోతుంటే మెలకువ రాకుండ తల గొరిగి తప్పించుకొని పారిపోవాలంట గొరుగుతుండగా లేచాడా? నాపెండ్లి పట్టించేడే. సర్దారుదొరలు మాయింటికి వచ్చి పడి గాపులు పడివున్నారు. సర్దారుదొరలు లెక్కేమిటి? వాళ్ళ తాతలంటోళ్ళు మహాప్రభువులే నాకు పొద్దున్నే దర్శనం మీయవలసిందే. ఎవడికోసం? మొగోడై పుట్టిన తర్వాత యెవడికీ బొచ్చుపెరగకుండా వుంటుంది. ఎవఁడో బైరాగి ముండాకొడుకు తప్ప యెవఁడు గొరిగించుకోకుండా వుంటాడు. అందరికీ నాతో అవసరమే. ఈదెబ్బ సంసోనుకు చేయడంలో నే యింకా మంచి పేరు రావాలి. చూడు నాతమాషా గుట్టు చప్పుడుగా గొరుగొస్తా (నిష్క్రమణము]

(దెలీలా తొడలపై సంసోను నిద్రపోవు)

26 జోలపాట.

జోజోజో వన్మోహన - సుకుమార।
యువతీ మానస - చోరధీర ।జోజో।
ఘోరశాత్రవాంభోద సమీర - కోటిమన్మథాకార -- శూర
పారావారగభీర సుధీర - వనితా భీష్టదవరమందార ।జోజో।

(పాటపాడుచుండగనే మంగలి వచ్చి క్షౌరముచేసి పోవును)

దెలీ:—సంసోనూ! సంసోనూ! లెమ్ము. లెమ్ము. ఫిలిస్తీయులు వచ్చుచున్నారు. (సంసోను త్రుళ్ళిపడి లేచి తలతడవుకొని నిరుత్సాహముగ]

సంసో:—ఓసీ! పాపాత్మురాలా! నన్ను విరూపినిచేసి బలమపహరించితివా? [సర్దారులు భటసమేతులై ప్రవేశింతురు)

1 సర్దా:—భటులారా! చూచెదరేమి? బంధించుడు. (భటులు సంసోనును బంధింతురు)

తే. గీ. పట్టుబడెనేడు జీవచ్ఛ ♦ వంబుమాడ్కి
నున్నవాఁడీతని మొగంబు ♦ వన్నెదరిగె
రండు భయమేల? యీతని ♦ గండడంగ
కొట్టు డీతని తలలోని ♦ క్రొవ్వడంగ 60

2 సర్దా:—ఓరీ! పాపాత్మా! నీకు ప్రాయశ్చిత్తము నేడుతప్పదు.

తే. గీ. పాలితుఁడవయ్యు స్వేచ్ఛగా ♦ ప్రభునిగతిగ
నాడితివి యింత దనుకనీ ♦ మాటలిపుడు
చెల్ల వక్కులు దీతుము ♦ చెఱుగుయెట్లు
నురిగి పోదువు నీయుబ్బ ♦ తరమె వెడల. 61

సంసోను:—హా! పరమాత్మా! నాశరీరము నాకేవశముగాకున్నది. ఏమియు చేయఁజాలకుంటిని తండ్రీ! దయతొలఁగించితివా?

తే. గీ. ఘోరశాత్రవులను కల ♦ గుండువఱచి
నాఁడ, నిల్లితి నేనొక ♦ నాతివలన;
ఆకసము నాక్రమించిన ♦ యంబుదంబు
గాలి వీవంగ వేగమే ♦ తూలునట్లు 62

1 సర్దా:—భటులారా! కసిదీర వీనికండ్లు తీసి గాజాశైలు సందుంచుడు. రేపు జరుగబోవు దాగోను దేవతామహోత్సవమునకు వీనిని హాజరు పెట్టుడి.

(యవనిక వ్రాలును)

—♦—

నాలుగవ రంగము.

(గాజాజైలు)

(సంసోను తిరుగలి విసరుచుండ, భటులు పారాతిరుగుచుందురు)

సంసో:—(స్వగతము]

ఆ. వె. కండ్లుతీసినారు ♦ కనఁబడదేమియు
యెంతపాపినైతి ♦ యేదిదిక్కు?
చాలినచ్చుచుండె ♦ సత్తువలేదయ్యె,
తిరుగ లెటులఁబట్టి ♦ తిప్పవాఁడ. 63

హా! పరమాత్మా! ఒకసారి నా వెనుకటి జీవితచరిత్రను స్మరణకుఁ దెచ్చుకొనినచో, నేనెంత పనికిమాలిన జీవినైతిని? ఇశ్రాయేలీయ సంఘమునకు పెద్దనై, తీర్పరినై యుండియు, సమాజ సముద్ధరణమునకు పూనుకొనక యౌవనమదాంధుఁడనై సంచరించితిని. స్వసంఘమునకుఁ జేసిన మేలేది? మీఁదు మిక్కిలి ఫిలిస్తీయులతో వారలకు తీరని వైరమును పొడిగించితిని. ఫిలిస్తీయుల యువతిని చేపట్టితిని. పెండ్లినాడు పురోహితుఁడగు సత్యమూర్తి ఉభయవంశములును విద్వేషములు మరచి పరస్పర సౌహార్దమున నుండుటకు మావివాహమును పేర్కొనెను. దురహంకారినై కట్టుకథను కల్పించి వారలను పరాభవింపఁ జూచితిని. తిమ్నాతీయుఁడును సరోజయు నెంతబ్రతిమాలినను వారిబాంధవ్యమును కాలఁదన్ని చివరకు వారి వినాశనమునకే కారణమైతిని.

"వేశ్యలను విశ్వసింపకుము. వారల పొత్తుతగదు అని లోక మెంత బలవత్తరముగ చాటినను కాదని దెలీలా పొత్తునకు పోయి సుఖింప నుద్దేశించితి... చివరకేమైనది. ప్రభూ! వేయవలసిన శిక్ష నిర్దాక్షిణ్యముగ వేసితివి. నీయందలి విశ్వాసమును భక్తియు విధ్వంసక శక్తులకు బలపరచుకొనుటకై వినియోగించుకొంటినే కాని ప్రశాంత సౌమ్యసాధుజీవనమునకై యపేక్షింపనైతిని.

దేవా! నీవగ్రాహ్యుఁడవు. మంచిచెడుగులకు మనుజుఁడు కర్తా? నీవెటులాడించిన యటులాడునది కాదా యీలోకము,

కృపాసింధూ! నేని బాధభరింపఁజాల అంధత్వమునకుతోడు అవమానదాస్య దైన్యములు అధికమించుచున్నవి. ఈప్రపంచమునుండి నన్ను నీదరికిఁ జేర్చుము

26 కీర్తన: చాయ : అబు తేరెసివా

పరమాత్మ శ్రీయెహోవనాడు - పాలక దేవ।
కరుణింపుమయ్యా నీదు - వరప్రభావసుతునిగా ॥పర॥
నిరతంబునీదు పాదపద్మ - ములను తలంతుగా।
పరగర్వ మత్తమతితో - వర్తించితినయ్యా ॥పర॥
కడుదయాపరుఁడవైన పితా - సుతునిగావవా।
కలుషాత్ములైన ఫిలిస్తీయు లిటులఁజేసిరి।
శ్రీనిర్వికార నిర్మలాత్మ - నిర్గుణాతీత।
నిరతంబు నీదునామస్మరణా - మృతమె గోరెదగా।
స్మరణామృతమె గోరెదగా।
అంధుండనైతినయ్యా - నన్ను ఆదరించవా।
పరమాత్మ! పరమాత్మ! పరమాత్మ!
బాధఁదీర్చనీ - పదములెగతిరా ॥పర॥

1 భటు:—నీకీ ముండమీద మోజు కావాలీ. తిరగల్కి హినా్రీ?
2 భటు:—బుర్రీకి మున్నగా గొర్గించి వంపింది. దెలీలా పీడ్క.
1 భటు:—సర్దార్కి హాజర్ పెట్టమన్నాడు పీడ్కి వుచ్చుం క్యారే?
2 భటు:—ఉచ్చుంకిబాత్, తిరనాల్కి బోల్తాహైరే,
1 భటు:—తిరనాల్మె హేమిసేస్తార్?
2 భటు:—దాగోగా దేవత్కి బలులు చేస్తార్.
1 భటు:—బలులు చేసేదికైకురే?
2 భటు:—దాగోన్ దేవత్కి సంసోనుకి పట్టీ హిచ్చింది. అంద్కి బలులు కర్తాహైరే!

1 భటు:—పీక్కి దెబ్బలా పట్టిహిస్తే, దాగోన్కి కైకురే? దెలీలాకి బలులు చేస్తే బోత్ అచ్చాహై

2 భటు:—అరేసంసోనుబాబూ! మాకీనక్కలకి పట్టి హిస్తావ్?

1 భటు:—అరే! పీక్కిమూాను సందల్ నక్కల్కి పట్టి, తోకల్ తోకలకి కట్టి చేల్కితగల్ బెట్టాడ్, పీక్కిగాడిది దవడ్తో కొడ్తే, వెయ్యిమందికి చచ్చార్.

2 భటు:—అరే! సంసోన్! నీకీ అచ్చావుండావ్, మాకీ తంటాకి తేకు నీకి తిరగల్ హిస్తి?

సంసో॥ దేవా! సర్వము నీవేకావా! నాచేత చేయించిన సాహస కృత్యములకు బలము నీవుకాదా? నన్నువరెంత హేళన చేసిన నేమి? తండ్రీ! దయాపరా!

సీ॥ కదుభయంకర సింహ ♦ గాత్రంబు రెండుగా
చ్రియ్యలు జేసిన ♦ బాహుబలము,
కథవేసిరిపుఁను ♦ గాఁంచి వారికి
దుస్తుల నొసఁగిన ♦ దోర్బలంబు
గాడిదనెమ్మునే ♦ గైకొని రిపుల బ
ల్మిని సంహరించిన ♦ మేటిబలము
మాటి మాటికి శత్రు ♦ మండలిపై కొని
పీచమడంచిన ♦ పెన్బలంబు

తే॥ గీ॥ నీపవిత్రావపవి పూరిత ♦ నిర్మలాత్మ
వచ్చి నాయందుఁజేరుట ♦ వలన గలిగె;
నేత్రృణపాపయఁడను జగ ♦ న్నేత నీవు
మోదయా పర, పరమాత్మ ♦ యోహెమోవ.

(యవనిక వాలును)

— ♦ —

ఐదవ రంగము

(దాగోను దేవతాలయము - ఫిలిష్తీయులసభ)

(భటులు సంసోనును సభలోనికి తీసుకొని వత్తురు)

సంసోను - 22 కీర్తన - రాగము : ఆదితాళము

దేవదీన పోషక । దేవ । దీనపోషక ॥దేవ॥
దిక్కునీవెకావ । కావరావె । దీనపోషక ॥దేవ॥
సదయుఁడవనినే । చాలగనమ్మితి ।
అదయుఁడవైతి । వహాహా । దీనపోషక ॥దే॥

1 భటు:—అరె సంసోన్. కదోరె, కదో

2 భటు:—అరె కదిల్ తో, మెర్లో, గల్లాకతరతం కబడ్దార్.

1 సర్దా (నిలబడి) మహాశయులారా! దాగోను దేవత చల్లని దయ వలన మనమందఱు మిచ్చటికిఁజేరితిమి మనవిరోధియగు సంసోను యీదేవత కృపవలన మనకుఁజిక్కినాఁడు. మహాబంలను కృతజ్ఞతతోఁనర్పించుదము. ఈ సంసోనును మీరెఱుఁగుదురుకదా! ఇతనిని పట్టుట కెన్ని ప్రయత్నములు చేసను, అటవిలో దైవబలమున్నందున చిక్కలేదు. వేశ్యాలోలుఁడై నేటికీ పాపాత్ముఁడు మీకంటఁబడెను. ఈతని యంజూచుకొని మనబానిసలగు యిశ్రాయేలీయులు మురిసిపోయి సిగ్గుమాలి తన సంఘమునకు స్వాతంత్ర్యమను పేరుతో వీ మనలను ధిక్కరించెను ఈకండ్లులేని కబోది మనలనే: చేయఁగలఁడు.

(అందరు నవ్వుచు చప్పట్లు కొట్టుదురు)